




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 02-09-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 303 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## విత్తనం నుండి విక్రయం వరకు సేవలన్నీ యాప్ ద్వారానే

- ఈ క్రాపింగ్ సులభతరం కోసం రైతుభరోసా యూనిఫైడ్ డిజిటల్ ప్లాట్ ఫాం యాప్

- బాబు విదిల్చే ప్యాకేజీ కోసం ఎల్లో మీడియా ఎగబడుతోంది

- ఏపిపిఎస్ సి ద్వారా 1180 పోస్టులు భర్తీకి త్వరలో నోటిఫికేషన్

- ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : అన్నదాతలకు జగనన్న ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వ్యవసాయానికి సాంకేతికతను జోడించి విత్తనం నుండి విపణిలో విక్రయం వరకు అన్ని సేవలు యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. కీలకమైన ఈ క్రాపింగ్ ప్రక్రియను వ్యవప్రయాసలకు లోనుకాకుండా సులభంగా నమోదు చేసుకునేందుకు రైతు భరోసా యూనిఫైడ్ డిజిటల్ ప్లాట్ ఫాం పేరుతో కొత్త యాప్ ను రూపొందించిందని పేర్కొన్నారు. బాబు విదిల్చే ప్యాకేజి కోసం ఎల్లోమీడియా ఎగబడుతుందని, ఊహాజనిత కథనాల రొచ్చును వెదజల్లడంతో పోటీపడుతున్నాయని మరో ట్వీట్ లో పేర్కొన్నారు. సోషల్ మీడియా పుణ్యాన నిజాలేవో కట్టుకథలేవో ప్రజలు స్పష్టంగా తెలుసుకోగలుగుతున్నారని, అంతేకాక వాతలు పెట్టేందుకూ సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిపికేషన్ వెలువడనుందని ఈ మేరకు ఎపిపిఎస్ సి అన్ని ఏర్పాట్లు చేసిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. 1180 పోస్టులు భర్తీ కొరకు నోటిఫికేషన్ జారీచేసేందుకు జగన్ గారి ప్రభుత్వం ఎప్పటికే జిఓ విడుదల చేసిందని తెలిపారు. ఈడబ్ల్యూ ఎస్ కోటా అమలు చేసేందుకు ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసిందని ట్విట్ ద్వారా గుర్తుచేసారు.

## చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేలా చర్యలు

- విత్తనం నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలవాలి
- ఆర్‌బీకేలలో తగినంత ఫెర్టిలైజర్ అందుబాటులో ఉండాలి
- ఆర్‌బీకే ఛానల్‌లో స్పెషలిస్ట్ సైంటిస్ట్‌ను భాగస్వామ్యం చేయాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి: ఆర్గానిక్ ఫార్మింగ్ సమాచారం రైతులకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్‌బీకేలలో తగినంత ఫర్టిలైజర్ అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖపై సీఎం వైఎస్ జగన్ బుధవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌బీకే ఛానల్‌లో స్పెషలిస్ట్ సైంటిస్ట్‌ను భాగస్వామ్యం చేయాలని, స్మార్ట్ ఫోన్లలో ఆర్‌బీకే ఛానల్ యాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. బోర్ల కింద, వర్షాధార భూములలో చిరు ధాన్యాలు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. వరికి బదులు చిరుధాన్యాలు సాగు చేసినా ఆదాయాలు బాగా వస్తాయన్న అంశంపై రైతుల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలా చేస్తున్న రైతులను ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు సూచిందిచారు. చిరుధాన్యాల సాగుచేస్తున్న రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చేలా భరోసా కల్పించాలని, దాని వల్ల రైతులు మరింత ముందుకు వస్తారని తెలిపారు.

**వ్యవసాయ సలహామండలి సమావేశాలు**

వ్యవసాయ సలహా మండళ్ల సమావేశాలు జరుగుతున్న తీరుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. రైతులతో ఏర్పడ్డ వ్యవసాయ సలహామండళ్లలో వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు, సమస్యలు నేరుగా కలెక్టర్ల దృష్టికి వెళ్లాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైయిన్లు సహా ఇరత్రా పనులపై ఇప్పుడే వివరాలు తెప్పించుకుని దీనికి తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులు చెప్తున్న సమస్యలను తీర్చే బాధ్యత కచ్చితంగా అధికారులు తీసుకోవాలని, దానిపై దృష్టి పెట్టాలలని సీఎం జగన్ అన్నారు. వ్యవసాయ సలహామండళ్ల కారణంగా సత్ఫలితాలు ఇస్తున్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. సుమారు లక్ష మందికిపైగా రైతులు వ్యవసాయ సలహామండళ్లలో ఉన్నారని అధికారులు తెలిపారు.

**రైతు భరోసా కేంద్రాలు-సేవలు**

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు కోరిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను నిర్దేశిత సమయంలోగా అందాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. రైతు భరోసాకేంద్రాల పనితీరు, సామర్థ్యం ఆమేరకు మెం రుగుపడాలన్నారు. నాణ్యత ఉన్నవాటిని రైతులకు అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్బీకే కేంద్రాల ద్వారా కూడా రైతుల సమస్యలు నేరుగా ఉన్నతస్థాయికి తెలిసే వ్యవస్థను కూడా సిద్ధం చేయాలని తెలిపారు. అత్యాధునిక

తరువాయి 2లో..

## స్కూళ్ల పునఃప్రారంభంపై ఉన్నతాధికారులతో కేంద్ర విద్యామంత్రి సమీక్ష

న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి ప్రభావం క్రమంగా తగ్గుముఖం పడుతున్న క్రమంలో ఇవాళ దేశవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం కొవిడ్ మార్గదర్శకాల మేరకు కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే పాఠశాలలు తెరిచి ఆఫ్‌లైన్ బోధన మొదలుపెట్టగా.. తాజాగా మిగిలిన రాష్ట్రాల్లో కూడా ఇవాళ్టి నుంచి ఆఫ్‌లైన్ బోధన మొదలైంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ( Dharmendra Pradhan ) పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఏయే రాష్ట్రాల్లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి..? ఇంకా ఏయే రాష్ట్రాల్లో స్కూళ్లను ప్రారంభించాల్సి ఉంది..? కరోనా మహమ్మారి

తరువాయి 4లో..

## అర్హులైన వారందరికీ సక్రమంగా అందేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున




విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం బడుగు ,బలహీన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నదని, అర్హులైన వారికి వాటన్నింటినీ సక్రమంగా అందేలా చూడాలని జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ సభ్యులు ఆచారి తల్లోజు జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఇంటరాక్షన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి విద్య, ఉద్యోగ, ఉపాది కల్పనకు అవకాశాలు కల్పించడానికి బీసీ కమిషన్ పనిచేస్తుందన్నారు. జాతీయ బీసీ కమిషన్ లో చైర్మన్, వైస్ చైర్మన్ ,ముగ్గురు సభ్యులతో కూడిన కమిషన్ను 2 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు

తరువాయి 4లో..

## ఏపీలో అడుగుకో గుంత.. గజానికో గొయ్యి..

### ప్రశ్నిస్తే ప్రాణం తీస్తారా? : వైసీపీ సర్కారుపై పవన్ కళ్యాణ్ ఫైర్



అమరావతి: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శల వర్షం కురిపించారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించినప్పుడు దెబ్బతిన్న రోడ్లను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. రోడ్ల బాగు కోసం ప్రశ్నించినవారిపై వేధింపులు, అరెస్టులను ఆయన ఖండించారు.

**ఏపీలో అడుగుకో గుంత.. గజానికో గొయ్యి..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఏపీలో రోడ్ల పరిస్థితి 'అడుగుకో గుంత.. గజానికో గొయ్యి'లా మారిందని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా రోడ్ల వ్యవస్థను పటిష్టం చేస్తుంటే.. వైసీపీ పాలనలో ఉన్న ఏపీలో ఈ వ్యవస్థ దారుణంగా ఉందని అన్నారు.

గూడూరు మండలం తిప్పవరంలో

తరువాయి 2లో..

## నకిలీ చలానాల వ్యవహారంపై అధికారుల చర్యలు.. ముగ్గురు సస్పెండ్

విజయనగరం: నకిలీన చలానాల వ్యవహారంపై అధికారులు చర్యలు ప్రారంభించారు. గజపతినగరం సబ్ రిజిస్ట్రార్‌తో పాటు మరో ఇద్దరు అధికారుల సస్పెండ్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ ఈశ్వరమ్మ, సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ నరసింగరావును డీఐజీ కల్యాణి సస్పెండ్ చేశారు.






## యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : సమాజంలో అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల టిటిడిసిలో ఐ ఎస్ ఎం ఓ శిక్షణా కేంద్రం, సోలార్ సిస్టమ్ ను ముఖ్య అతిథి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బుధవారం ప్రారంభించారు. సిడాక్ సంస్థ సౌజన్యంతో యువతకు శిక్షణా కార్యక్రమాలు జరగనున్నాయి. వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే పలాస, సోంపేట, రాజాం తదితర ప్రాంతాల్లో జాబ్ మేళాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అత్యధిక మానవ వనరులు కలిగిన దేశం భారత దేశం అన్నారు. మానవ వనరులను చక్కగా వినియోగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. పార్లమెంటు నియోకవర్గం స్థాయిలో నైపణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సిడాక్ సౌజన్యంతో శిక్షణా

తరువాయి 2లో..

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



ములగాడ : వినాయక చవితి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు ఇంచార్జ్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను సీతమ్మదార క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్,మాజీ శాసన సభ్యులు, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి వినాయక ప్రతిమలతో మాత్రమే వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అవగాహన కల్పించండి

- జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు



విశాఖపట్నం : మలేరియా, డెంగ్యూ జ్వరాలపై అవగాహన కల్పించమని దోమలు వృద్ధి చెందకుండా దృష్టి సారించాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టరు వి. సన్యాసి రావు మలేరియా సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన 6వ జోన్ 64, 65 వార్డు పరిధిలోని ఎ.ఎల్.ఆర్ నగర్, గిరిజన కాలనీ, దొడ్డువాని పాలెం తదితర ప్రాంతాలలో జోనల్ కమిషనర్ శ్రీధర్ తో కలసి పర్యటించారు. 65 వార్డులోని డెంగ్యూ కేసు నమోదైన కె. లావణ్య ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, చుట్టు ప్రక్కల స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించాలని మలేరియా ఇన్స్పెక్టరు ను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా చూడాలని, మలేరియా సిబ్బంది, కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వార్డులలో డెంగ్యూ కేసులు నమోదు అవకుండా చూడాలని ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, పూలు కుండీలు, కొబ్బరు బొండాలు, వాహనాల టైర్లు మొదలైన వాటిలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆరవ జోనల్ కమిషనర్ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్, మలేరియా ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలింపియాడ్ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

- ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ పోటీ పరీక్షలకు మంచి పునాది
- విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన ఏ.జి.యం సురేష్




విశాఖపట్నం : ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్(ఇంటిసో ) ఒలింపియాడ్ లో స్థానిక ఆశీల్ మెట్ట-3 సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు లెవెల్-2పరీక్ష లో మొత్తం 48 మంది ఘనవిజయాన్ని సొంతం చేసుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులలో కె.తనుశ్రీ(గ్రాండ్ ప్రైజ్ ల్యాబ్ టాప్) సొంతం చేసుకుంది.ఎస్.ప్రత్యుష్ ద్వితీయ బహుమతి(బ్లూ టూత్ స్పీకర్),ఎస్.అనీష్ కుమార్ నాల్గవ బహుమతి(సొనాటా వాచ్), 16 మంది ప్రత్యేక బహుమతులు సాధించారు.30 మంది స్వర్ణ పతకాలు,48 మంది ప్రశంసా పత్రాలు పొందారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ పోటీ పరీక్షలకు మంచి పునాది వంటిదని, విద్యార్థులు భవిష్యత్ లో ఎదుర్కొనే వివిధ పోటీపరీక్షలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, భయాన్ని దూరంచేస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏ.జీ.ఎమ్ ఎం.వి.సురేష్ విద్యార్థులను అభినందించారు. విశాఖ రీజినల్ ఇంచార్జ్ వై. ఆశి బాబు,జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎల్ .రాజేష్,డీన్ రామారావు, సి-ఇన్చార్జ్ భూషణ్ తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ జీవిఎంసి కో ఆప్షన్ గా నియమితులైయిన శుభాసందర్భంగా సేనాపతి అప్పారావు కి పుష్పగుచ్ఛం అందజేసి సాలువతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేసిన జివిఎంసి డిప్యూటీ మేయర్ మరియు 46 వార్డు బూత్ కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు.*

### విశాఖ హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ లో గ్యాస్ లీకేజ్ .. భయంతో కార్మికుల పరుగులు, తాజా పరిస్థితి

విశాఖపట్నం : విశాఖ జిల్లాలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థలో గ్యాస్ లీకేజ్ కలకలం సృష్టించింది. విశాఖ జిల్లాలోని హెచ్పీసీఎల్ లో గ్యాస్ లీక్ కావడంతో కార్మికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. గ్యాస్ లీక్ అయిన వెంటనే సైరన్ మోగడంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు . గ్యాస్ లీకేజ్ జరుగుతుందని గుర్తించిన అధికారులు దానిని వెంటనే అదుపుచేసే ప్రయత్నం చేశారు. లీకేజీని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి లీకేజ్ ను కంట్రోల్ చేసింది.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక




గాజువాక : ఈ నెల సెప్టెంబర్ 4,5 తేదీలలో విజయవాడలో జరుగబోయే 10వ రాష్ట్రస్థాయి కికిబాక్సింగ్ పోటీలకు " టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ నుండి 50 మంది మిగతా క్లబ్ నుండి 70 మంది మొత్తం 120 మంది క్రీడాకారులు అర్హత సాదించారు. వీరంతా విశాఖ నుండి 3వ తేదీ సాయంత్రం బయలుదేరి విజయవాడ వెళ్లానున్నారు. బుధవారం పందిమెట్ట జంక్షన్ మున్సిపల్ స్కూల్ లో గ్రేటర్ విశాఖ జిల్లా అధ్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో సెలక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, బీజేపి గాజువాక నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు,సీనియర్ కోచ్ ఆనందబాలు లు పాల్గొని క్రీడాకారులందరికి అభినందనలు తెలిపారు. "న్యూకిక్ బాక్సింగ్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ " ప్రెసిడెంట్ గంటా నూకరాజు సెక్రటరీ సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డి. ప్రేమ్ కుమార్, మాస్టర్స్ అనిల్ కుమార్, విమల్ రాజ్ , సి హెచ్ కుమార్, కామేష్, శంకరరావు శ్రీనివాస్ రావు, చిరంజీవి, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా త్రిశక్తి ఆలయ వార్షికోత్సవం

మధురవాడ : మధురవాడ మూడు గుళ్ళు జంక్షన్ వద్ద గల శ్రీ బంగారమ్మ, శ్రీ ఎర్నమ్మ, శ్రీ దండుమారమ్మ అమ్మవార్ల ఆలయం 8 వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండి ముగ్గురు అమ్మవార్లకు పంచామృత సుగంధ జలాభిషేకములు జరిపించి అనంతరం ఆలయ అర్చకులు నిష్ఠల రాంబాబు తదితరులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులకు దర్శం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మొల్లి లక్ష్మణరావు, వాంద్రాసి అప్పలరాజు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా అప్పన్న, పిళ్లా సూరిబాబు, యమ్.గణపతిరావు, ఇమంది వెంకటరావు, నమ్మి అప్పలస్వామి, ఇమంది బాబురావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## ఏపీలో అడుగుకో గుంత.. గజానికో గొయ్యి..

రహదారులు అధ్వాన్నంగా ఉందని అన్నారు. రోడ్లన్నీ గోతులు, గొయ్యిలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెప్పారని తెలిపారు. ఇక్కడ ఓ గర్భిణి మహిళ ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. నియోజకవర్గంలోనూ రోడ్ల పరిస్థితి ఇలాగే ఉందని స్థానికులు చెప్పారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. అయినా జగన్ సర్కారు నిర్లక్ష్యంగా ఉందని మండిపడ్డారు. రోడ్లు బాగు చేయాలని ప్రశ్నిస్తే జనసేనకు చెందిన ఓ కార్యకర్తను ప్రభుత్వ పెద్దలు బెదిరించి ఆత్మహత్య చేసుకునేలా చేశారని మండిపడ్డారు పవన్ కళ్యాణ్. రోడ్లు బాగు చేయాలని నిరసన చేస్తే పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తున్నారు. అక్రమ కేసులు పెరుగుతున్నారని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్ల రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లక్షా 20 వేల కిలోమీటర్లకుపైగా రోడ్లు ఉన్నాయని, చాలా చోట్ల గుంతలు, గొయ్యిలు పడ్డా.. మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని మండిపడ్డారు. రోడ్ల పరిస్థితిని ప్రజల్లోకి తీసుకెళ్లి తద్వారా ప్రభుత్వంలో స్పందన తీసుకురావాలన్నారు. అందుకే సెప్టెంబర్ 2,3,4 తేదీల్లో JSPFORAP-ROADS అనే హ్యాష్ట్యాగ్ (సేవ్ ఆంధ్రప్రదేశ్ రోడ్స్)ద్వారా ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళ, ఊరు బాగు కోరే ప్రతి ఒక్కరూ పాడైన రోడ్ల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మూడు వారాల్లో ప్రభుత్వం స్పందించని పక్షంలో గాంధీ జయంతి రోజున శ్రమదానంతో రోడ్లను బాగు చేద్దామని పవన్ కళ్యాణ్ తెలిపారు. తాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్పై పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్టాలిన్ వ్యవహరిస్తున్న తీరును అభినందించారు. ఏ పార్టీ అయినా ప్రభుత్వంలోకి రావడానికి రాజకీయాలు చేయాలి. కానీ, అధికారంలోకి వచ్చాక రాజకీయం చేయకూడదు. దీన్ని మీరు(స్టాలిన్) మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నారు. మీ పరిపాలన, ప్రభుత్వ పనితీరు మీ ఒక్క రాష్ట్రానికే కాకుండా దేశంలోని రాష్ట్రాలకు, అన్ని పార్టీలకు మార్గదర్శకం.. స్ఫూర్తిదాయకం. మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయాస్తున్నాను అని పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా వ్యాఖ్యానించారు. కాగా, యోగి ఆదిత్యనాథ్ కూడా 2017లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అంతకుముందు సీఎం అఖిలేష్ యాదవ్ ఫొటోతో ముద్రితమైన బ్యాగులు, ఇతర వస్తువులనే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ప్రజాధనం వృథా చేయకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు.

## చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేలా చర్యలు

పరిజ్ఞానాన్ని (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) దానికి వినియోగించుకోవాలని పేర్కొన్నారు. నేచురల్ ఫార్మింగ్పైనా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ విధానాలను డిస్ప్లే చేయాలని సూచించారు. దానికి సంబంధించిన సామగ్రి కావాలంటే వెంటనే రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ఆర్బీకే కేంద్రాలకు అనుబంధ భవనాలను విస్తరించుకుంటూచిన్నపాటి గోడౌన్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను అదేశించారు. అక్కడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నిల్వచేసుకోవచ్చన్నారు. భవనాలను విస్తరించి నిర్మించేంతవరకూ అద్దె ప్రాతిపదికన కొన్ని భవనాలు తీసుకోవాలని సూచించారు. ఆర్బీకేల పనితీరుమీద కూడా సర్టిఫికెషన్ ఉండాలన్నారు. ఆర్బీకేల పనితీరుపె నిరంతర పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని పేర్కొన్నారు. ఆర్బీకేల పనితీరును మెరుగుపరిచే దిశగా ఐఎస్వో సర్టిఫికేషన్ పొందే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. దానివల్ల వాటి పనితీరు క్రమంగా మెరుగుపడుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎస్ఓపీలను రూపొందించుకోవాలని తెలిపారు.

### వైఎస్సార్ పొలంబడి

వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంపైనా సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. పొలంబడి కార్యక్రమాల షెడ్యూలును రైతు భరోసాకేంద్రాల్లో ఉంచాలని అధికారులను ఆదేశించారు.15 రకాల పంటలపై పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్రికల్చర్ కాలేజీలు, యూనివర్శిటీ విద్యార్థులు ఆర్బీకేల్లో విధిగా పనిచేసేలా చూడాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.

### ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్

ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ వచ్చేలా చూడాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మోతాదుకు మించి అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్బీకే యూనిట్లుగా మ్యాపింగ్ చేసి అక్కడ రైతులకు పొలం బడుల ద్వారా ప్రత్యేక శిక్షణ, అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు తెలిపారు. పంటల సాగులో రైతులకు అవగాహన కల్పించేలా రూపొందించిన వీడియోలను యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

### ఇ-క్రాపింగ్పైనా సీఎం సమీక్ష

ఇ-క్రాపింగ్ చేసిన రైతులకు భౌతిక రశీదులు, డిజిటల్ రశీదులు కూడా ఇవ్వాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఇ-క్రాపింగ్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దానివల్ల పూర్తి పారదర్శకత వస్తుందని తెలిపారు.రుణాలు, సున్నా వడ్డీ, ఇన్పుట్ సబ్సిడీలు, పంటల కొనుగోలు, బీమా.. తదితర వాటన్నింటికీ ఇ-క్రాపింగ్ ఆధారం అవుతుందని సీఎం పేర్కొన్నారు. అన్ని ఆర్బీకేల్లో బ్యాకింగ్ కరస్పాండెంట్లు ఉండాలని, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో భారీ పరికరాలను, సామగ్రిని అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రతి ఆర్బీకే పరిధిలో కూడా రైతులకు అవసరమైన పనిముట్లను వ్యక్తిగతంగా అందించేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. వచ్చే రబీ సీజన్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

### ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు-పరిష్కారం

ఎక్కడ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినా వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన చోట లోడ్, ఇతరత్రా పరిస్థితులపై వెంటనే పరిశీలన చేయాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడానికి కారణాలపైన కూడా అధ్యయనం చేయాలని, లేకపోతే కొత్తగా ట్రాన్స్ఫార్మర్ పెట్టినా ఉపయోగం ఉండదన్నారు. మీటర్లు అమర్చడం ద్వారా ఎంత కరెంటు కాలుతుంది, ఎంత లోడ్ పడుతుందనే విషయం తెలుస్తుందన్నారు. మీటర్ల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్న విషయం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశామని తెలిపారు. మీటర్ల వల్ల ఓ వర్గ మీడియాకు తప్ప, రైతులెవ్వరికీ నష్టం లేదన్నారు. ఈ విషయాన్ని రైతులు కూడా గుర్తించి మీటర్లు పెట్టించుకునేందుకు ముందుకు వచ్చారని గర్తు చేశారు. ఎంత బిల్లు కట్టాలో అంత డబ్బునూ ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాల్లోకి వేస్తోందని, ఆ డబ్బు నేరుగా కరెంటు పంపిణీ సంస్థలకు చేరుతోందని సీఎం జగన్ తెలిపారు.

ఈ సమీక్షా సమావేశానికి వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, ప్రభుత్వ సలహాదారు (వ్యవసాయం) అంబటి కృష్ణారెడ్డి, ఏపీ స్టేట్ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బుక్కపట్నం నవీన్ నిశ్చల్, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, జెడ్బీఎన్ఎఫ్ స్పెషల్ సీఎస్ టి.విజయ్కుమార్, వ్యవసాయశాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ఎస్.ప్రద్యుమ్న, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, ఏపీఎస్ఎస్డీసీఎల్ వీసీ మరియు ఎండీ గెడ్డం శేఖర్బాబు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి

కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. డిఆర్డిఎ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయం, విద్యా, వైద్యంకు ప్రాధాన్యత ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవతంగా పనిచేస్తోందని, నిరుద్యోగాన్ని నివారించుటకు దోహదం చేస్తుందని చెప్పారు. యువతలో నైపుణ్యం ఉంటే ఆదాయం పెరుగుతుందని ఆయన సూచించారు. నరసన్నపేట లో నైపుణ్య అభివృద్ధి సంస్థ మంజూరు అయిందని, బుడితిలో త్వరలో శిక్షణ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలని ముఖ్య మంత్రి ఆశయం అన్నారు. దిశ, పరిశ్రమలలో 75 శాతం స్థానికులకే ఉద్యోగాలు, చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు తదితర ఎన్నో నూతన చట్టాలను ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి ధర్మాన అన్నారు. రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలు మహిళలకు అందించామని, అమ్మ ఒడి తదితర కార్ర్యమాలను అమలు చేస్తూ పేదలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. ముఖ్య మంత్రి జగన్ మీకు అండగా ఉన్నారని ఆయన చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోనే ఎచ్చెర్ల ఉండాలని ముఖ్య మంత్రిని కోరామని, ఆ మేరకు ఆయన అంగీరించారని తెలిపారు. శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యాభివృద్ధి కావాలన్నారు. అన్ని పరిశ్రమలతో సమావేశం నిర్వహించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంప్యూటర్ శిక్షణ పొందాలన్నారు. సిడాక్ ద్వారా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధి కల్పన, ఎంటర్ ప్రైజ్ ప్రారంభానికి అవకాశముందన్నారు. చక్కటిశిక్షణ పొంది మంచి ఉపాధి పొందాలని, ఎంటర్ప్రెన్యూయర్ గా మారి పలువురికి ఉపాధి కల్పించాలన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి
# బీజేపీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి బీజేపీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ తన యొక్క రాజకీయ ప్రస్థానం ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేసి తక్కువ మెజారిటీతో ఓడిపోయిన సంగతులను గురించి, నక్సలైట్లు తనను బెదిరించినా, వారి నుంచి తనకు ప్రాణహాని ఎదురైనా కూడా పార్టీని వీడకుండా బిజెపిలో కొనసాగుతున్న సంగతులను పార్టీ కార్యకర్తలతో పంచుకున్నారు.

ప్రతి కార్యకర్త తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలనీ, అటువంటప్పుడు పార్టీ అందరినీ కచ్చితంగా గుర్తించి తగిన విధంగా వాళ్లను ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు వంశీ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ విజయానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వి.ఎస్.ఎన్ కొప్పిశెట్టి, ఎస్ఆర్ కెకెఎస్ జగపతి రాజా బహదూర్, పొలిమేర శ్రీనివాస్, జె.దామోదర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ దిలీప్‌వర్మ, కె.సుబ్రహ్మణ్యం, వర్రే లలిత, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు మరియు అధిక సంఖ్యలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# ఆఈట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

- ప్రథమర్యాంక్ సాధించిన తెలంగాణ విద్యార్థి ప్రద్యుమ్న - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో...

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆఈట్ ప్రవేశ పరీక్ష ఫలితాలను బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎం.ఎస్.ఎస్.ఆర్ ప్రద్యుమ్న 74 మార్కులతో మెదటి ర్యాంక్‌ను సాధించారు. విశాఖ నగరానికి చెందిన ఎల్.ఎల్.పి. చక్రవర్తి 2వ ర్యాంక్, పి.ప్రసన్న సాయి శరణ్య 3వ ర్యాంక్, టి.వి.బి. నాయుడు 4వ ర్యాంక్, కె.తనూజ 5వ ర్యాంక్‌లను సాధించారు. పరీక్ష ముగిసిన రెండు రోజుల్లోనే ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. దీనిని గమనించి కంప్యూటర్ సైన్స్ ఇంజ నీరింగ్‌లో సీట్లు రెట్టింపు చేసామన్నారు. విద్యార్థులకు విదేశీ ఆచార్యులతో బోధన జరిపించడం, నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణ, స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమ అవసరాలకు అను గుణంగా పూర్తి స్థాయిలో నైపుణ్యా లను విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**3 నుంచి ఆన్‌లైన్ కౌన్సెలింగ్....** : ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఈ నెల 3వ తేదీ నుంచి జరిగే ఆన్‌లైన్ వెబ్ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. పూర్తి సమాచారం ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ నుంచి పొందాలని సూచించారు. ఈ నెల 3,4 తేదీలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, సిఏపి, దివ్యాంగుల విభాగాల వారికి కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. జనరల్ విభాగాలకు ఆన్‌లైన్‌లో సర్టిఫికేషన్ నిర్వహిస్తామన్నారు. ఈనెల 3-6 తేదీలలో సర్టిఫికేట్లు అప్‌లోడ్ చేయాలని, 7-8 తేదీలలో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలన్నారు.తొలిదశ సీట్ల కేటాయింపు ఈ నెల 11వ తేదీన జరుపుతారు.

## హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ మెరాక్స్ యూనిట్‌లో హైడ్రోకార్బన్ లీక్

- భయాందోళన లో కార్మికులు స్థానికులు - ఎటువంటి హాని లేదన్న హెచ్‌పిసిఎల్ యాజమాన్యం



గాజువాక : సెప్టెంబర్ 01, 2021 న సుమారు 13:50 గంటలకు హెచ్‌పీసీఎల్, విశాఖ రిఫైనరీలోని మెరాక్స్ యూనిట్‌లో పరికరాలు అప్పగించే సమయంలో హైడ్రో కార్బన్ ఆవిరి యొక్క చిన్న విడుదల జరిగింది. దీంతో సంస్థ సైరన్ మోగించడం తో అటు కార్మికులు, ఇటు స్థానికులు భయాందోళనకు గురైయ్యారు. సమాచారం తెలుసుకున్న రిఫైనరీ అధికారులు పరిస్థితిని త్వరగా నియంత్రించారు. ఏ వ్యక్తికి ఎటువంటి హాని జరగలేదని, ఏ పరికరానికి నష్టం జరగలేదని హెచ్‌పిసిఎల్ అధికార వర్గాలు ఒక ప్రకటన ద్వారా తెలిపాయి.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘన సత్కారం



మాకవరపాలెం : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మాకవరపాలెం మండలం బూరుగుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు రుత్తల రమణ దంపతులను ఎమ్మెల్యేతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, ఉపాధ్యాయ యూనియన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయుడు రమణను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నర్సీపట్నం ఇన్‌ఛార్జి ఏఎస్‌డబ్ల్యూఓ గా బాబురావు





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : హాస్టల్ పిల్లలుని తమ పిల్లలు గా భావించి హాస్టల్ సంక్షేమ అధికారులు విధి నిర్వహణలో ముందుకు కలిసికట్టుగా సాగాలన ఇంచార్జీ ఏ యస్ డబ్ల్యూ ఓ గా అడిదెల బాబురావు (గ్రేడ్ వన్ హాస్టల్ సంక్షేమ అధికారి) విధుల్లో చేరిన సందర్భంగా అన్నారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ లోని వాళ్లంతా కార్యాలయానికి చేరుకొని ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి మిఠాయిలు పంచి అందరం కలిసికట్టుగా విద్యార్థుల చదువు పై దృష్టి సారించాలని కోరుతున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో....

సీనియర్ వార్డెన్ అప్పారావు, రామసత్యనారాయణ, గోవిందు, శివ, నాగేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు కార్యాలయ సిబ్బంది రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఇటీవల రిటైరయిన దాసు తదితరులు అభినందించారు.

## జివియంసి కో-ఆప్షన్ మెంబర్స్ గా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు
# 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అభినందనలు



విశాఖపట్నం : జివియంసి కో-ఆప్షన్ మెంబర్స్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ షరీఫ్, ఫాతీమారాణీ, బెహెరా భాస్కర రావు, సేనాపతి అపారావు, కొప్పుల ప్రభావతి లకు 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అభినందనలు తెలిపారు. కౌన్సిల్ హాల్ లో వారికి పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి అన్నివర్గాలకు న్యాయం చేశా రని, కో-ఆప్షన్ సభ్యుల్లో అన్నివర్గాలకు ప్రాధాన్యతనిచ్చారని కొని యాడారు. విశాఖ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు పరిపాలన రాజధాని కాబోతున్న విశాఖను ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కలిసి పనిచేద్దామన్నారు. విజయసాయిరెడ్డి సలహాల మేరకు తామంతా పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.

కో-ఆప్షన్ సభ్యులను మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ఉరుకూటి నారాయణ, మహమ్మద్ సాదిక్ లు కూడా అభినందించారు.

# నాగవంశీయులను బీసీ డీ నుండి బీసీ ఏ కు మార్పు చేయండి
## ఏపీ నాగవంశ సంక్షేమ సాధన సమితి సభ్యుల విన్నపం



విశాఖపట్నం : నాగవంశీయులను బీసీ డీ నుండి బీసీ ఏ కు మార్పు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రక్రియకు ఏపీ నాగవంశ సాంస్కృతిక వేదిక, ఏపీ నాగవంశ సంక్షేమ సాధన సమితి అధ్వర్యంలో శ్రీకారం చుట్టడమైనది. ఈ మేరకు బీసీలలో అత్యంత వెనుకబడిన నాగవంశీయులను బీసీ డీ నుండి బీసీ ఏకు మార్చాలని కోరుతూ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి ఏపీ నాగవంశ సాధన సమితి, ఏపీ నాగవంశ సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడమైనది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల జాబితా నుండి తొలగించిన నాగవంశ కులాన్ని తిరిగి బీసీలో చేర్చాలని విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనరు ఎర్నింటి క్రిష్ణ, వేదిక అధ్యక్షులు ముని శ్రీరామక్రిష్ణ, కోసాధికారి అవనాపు దేవుడు, సభ్యులు కాళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



కంచరపాలెం : మహిళలు చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని కంచరపాలెం సిఐ కృష్ణరావు పేర్కొన్నారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో బుధవారం పోలీసులకు ప్రజాదరణ అనే నినాదంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్యంగా స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులకు పలు సెక్షన్లు పై కార్య క్రమాన్ని నిర్వహించి ప్రజలతో అంకితభావంతో ఉండాలని వారితో స్నేహపూరితమైన స్నేహ భావంతో మెలగాలని సూచించారు. అదే విధంగా మహిళలకు తక్షణ రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దిశా యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ కార్య క్రమంలో ఎస్ఐ లు అప్పలనాయుడు, లోకేశ్, రుషికేశ్, ధివ్యభారతి, సచివాలయం ఎం.ఎస్.కె లు పాల్గొన్నారు.

## జివియంసి కో- ఆప్షన్ మెంబర్స్ ని నియమితులైన సభ్యులను సన్మానించిన
# 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర పెద్దలు రాజ్య సభ సభ్యులు గౌరవ వి.విజయ సాయి రెడ్డి ఆశీస్సులతో బుధవారం మధ్యాహ్నం మన 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా బలపరుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ మైనార్టీ సముచిత స్థానంలో కొనసాగించాలని జివియంసి కో- ఆప్షన్ మెంబర్స్ ని నియమించి రాష్ట్రంలో గొప్ప గా పరిపాలన చేశారు. ఇతర రాష్ట్రాల కు ఇన్స్పిరేషన్ గా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేశారు అని కొనియాడారు.

తదనంతరం 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ముస్లిం మైనార్టీ 1.మహమ్మద్ షరీఫ్2. క్రిస్టియన్ మైనార్టీ ఫాతీమారాని బీసీ 3. బెహరా భాస్కర రావు 4. సేనాపతి అపారావు 5.కొప్పుల ప్రభావతి నియమించారు.

వారికి మన 35వార్డు కార్పొరేటర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఆనందంగా ఉందన్నారు.

# తోటి విలేఖరి కి నిత్యావసర సరుకులు అందించిన
## మండల విలేకర్ల బృందం



హుకుంపేట : మండలం లోని చట్రాయి పుట్టు గ్రామానికి చెందిన పాంగి. చిరంజీవి కి గత కొన్ని నెలరోజులుగా యాక్సిడెంట్ జరిగి కాలు విరిగడంతో ఆయన అనారోగ్యం పాలయ్యారు కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతుండటంతో తోటి విలేకరులు వెళ్లి బుధవారం ఆయనకు పరామర్శించి వారికి సరిపడే నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని విలేకర్ల యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శి ఏ.చిట్టిబాబు, టి.వెంకట రమణ పేర్కొన్నారు అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హుకుంపేట మండలం విలేకరుల బృందం బుధవారం వారి కుటుంబానికి పరామర్శించి నిత్యావసర సరుకులు రైసు కూరగాయలు అందించడం జరిగిందని అన్నారు తోటి విలేఖరికి ఆపద సంభవించినప్పుడు ఏం చేయలేని పరిస్థితి లో మండల విలేకరులు బృందం యూనియన్ ద్వారా చర్చించి ఆయన కుటుంబానికి అందరూ చేయి చేయి కలిపి వారికి తోచిన ఆర్థిక సహాయం అందించడం జరిగింది అన్నారు ఇంకా మెడికల్ ఖర్చుకు ఏమైనా ఇబ్బంది ఉంటే యూనియన్ కి కి తెలియపరిచిన ఎడల ఖర్చులు కూడా సహాయం అందిస్తామని ఇదే కాక ఇంకా విలేకర్లకు ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ఆదుకోవడం యూనియన్ ఎప్పుడు ముందు ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విలేకరుల బృందం యూనియన్ల నేతలు సలహాదారులు కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు వైసిపి నేత సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కోవిడ్ నియంత్రణలో కేరళ ఆదర్శం

జన సాంద్రత ఎక్కువగా వున్నా, వైరస్ వ్యాప్తి చెందడానికి అవకాశాలు ఎక్కువగా వున్నా కేరళ ఈ మహమ్మారిని సమర్ధవంతంగా కట్టడి చేయగలిగింది. మొదటి, రెండో వేవ్‌ల్లోనూ పరిస్థితిని అదుపు దాటిపోకుండా చూసింది. వృద్ధులు ఎక్కువగా వున్నందువల్ల వారికి కోవిడ్ ముప్పు ఎక్కువగా వుంటుంది. అయినప్పటికీ ప్రభుత్వం వేలాది మందిని కాపాడగలిగింది. ప్రవాసులు ఎక్కువగా వుండడం వల్ల విదేశాల నుండి వివిధ వైరస్ వేరియంట్లు దిగుమతి కావడానికి ఎక్కువ అవకాశాలు వుంటాయి. కానీ నిరంతర అప్రమత్తత వల్ల కేరళ ఆ సవాళ్ళన్నింటినీ సమర్ధవంతంగా ఎదుర్కొనగలిగింది.

గత కొద్ది వారాలుగా కేరళ నిరంతరంగా వార్తల్లో నిలుస్తోంది. కొత్తగా కరోనా కేసులు బాగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్త కేసుల్లో దాదాపు సగం ఇక్కడే నమోదవుతున్నాయి. అన్ని రాష్ట్రాల్లోకెల్లా కేరళ ఈ మహమ్మారిని అత్యంత సమర్ధవంతమైన రీతిలో ఎదుర్కొనగలిగిందన్నది వాస్తవం. అయితే, ప్రస్తుత సమస్య లేదా పరిస్థితులు దాని పర్యవసానంగానే వున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. ఇక్కడి వాస్తవాలను ఆ బృందం అర్ధం చేసుకుందని ఆశిద్దాం. ఈ సమస్యకు కీలక పరిష్కారమైన వ్యాక్సిన్ డోసులను అందచేసి సహాయపడుతుందని భావిద్దాం.

కరోనా మహమ్మారిని ఎదుర్కొనడంలో ఇతర రాష్ట్రాల కన్నా కేరళ విజయవంతమైన రీతిలో వ్యవహరించిందని రుజువు చేయడానికి ఐదు అంశాలు వున్నాయి. కోవిడ్ మరణాలు తక్కువగా నమోదు కావడంలో గల అవకతవకలను మీడియా గుర్తించింది. శ్మశానవాటికల్లో కోవిడ్ జాగ్రత్తలు తీసుకుని పెద్ద సంఖ్యలో మృత దేహాలకు అంతిమ సంస్కారాలు చేసిన దృశ్యాలు నమోదయ్యాయి. ఉత్తర భారతంలో గంగా నదిలో రోజూ వందలాది మృతదేహాలు కొట్టుకు పోవడాన్ని మొత్తం ప్రపంచమంతా చూసింది. దీనికి భిన్నంగా, కేరళలో ఇలా నమోదు కాని కోవిడ్ మరణాల సంఖ్య ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువగా వుందనేది వాస్తవం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, చాలా రాష్ట్రాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు చూపించిన కోవిడ్ మరణాల లెక్కల్లో చాలా అవకతవకలు, లోపాలు, లొసుగులు వున్నాయి. వీటిల్లో కొన్ని ఆరోగ్య నిర్వహణా వ్యవస్థలోని లోపాల వల్ల జరిగినవైతే మరికొన్ని పరువు దక్కించుకునే ప్రయత్నాల్లో భాగంగా చేసినవి కావడం గమనార్హం. కోవిడ్ మహమ్మారి తలెత్తినప్పటి నుండి ఇప్పటివరకు భారత్‌లో కేవలం నాలుగు లక్షల మందే మరణించారని భారత ప్రభుత్వం చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా నమోదైన కేసులు, మరణాల నిష్పత్తి పరంగా చూసినట్లైతే భారత్ లోనే ఈ నిష్పత్తి చాలా తక్కువగా వుందని చెప్పుకుంటోంది. కానీ ఈ మరణాల సంఖ్య దాదాపు పది రెట్లు వుండవచ్చని అంటే 30 నుండి 40 లక్షల వరకు వుండవచ్చని స్వతంత్ర దర్యాప్తులు పేర్కొంటున్నాయి. పరీక్షలు చేసి పాజిటివ్ వచ్చిన తర్వాత కోలుకోవడమో లేదా మరణించడమో వరకు అన్నీ డాక్యుమెంట్ల పరంగా నమోదై వుంటే ఆ డేటా వాస్తవికంగానే వుంటుంది. అవేవీ జరగనపుడు వున్న సమాచారం కూడా సమగ్రమని చెప్పలేం. సివిల్ రిజిస్ట్రీ డేటా ఈ తీరు లోనే వుంది.

డాక్యుమెంట్ చేయబడిన కోవిడ్ మరణాలు, సివిల్ రిజిస్ట్రేషన్‌లో సర్టిపై చేయబడిన అధిక మరణాల మధ్య వ్యత్యాసం చాలా తక్కువగా వున్నందున రాష్ట్రంలో మరణాలు, కేసుల గణన సంపూర్ణంగా వున్నట్లవుతుంది. కేరళలో ఈ వ్యత్యాసం చాలా తక్కువగా వుందంటే అధిక సంఖ్యలో కేసులను, మరణాలను నమోదు చేశారన్నది స్పష్టమవుతోంది. ఇది ఇక్కడ కీలకాంశం.

ఇక రెండవది, కేరళ చాలా అప్రమత్తంగా వ్యవహరించడం. పైగా కాంటాక్ట్ ట్రేసింగ్ నైపుణ్యాలను కూడా అద్భుతంగా ప్రదర్శించిన ఫలితంగా, భారత్ లోకి ప్రవేశించిన మూడు వైరస్ రకాలను వెంటనే కనుగొనగలిగింది. సెకండరీ ట్రాన్స్‌మిషన్ (సెకండరీ సంక్రమణ)ను నివారించగలిగింది. గతేడాది మే 3వ తేదీన 60.46 లక్షల ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయని మొట్టమొదటి ఐసిఎంఆర్ సీరో సర్వే అంచనా వేసింది. అంటే చాలా ఇతర రాష్ట్రాలు ఆ ఏడాది మార్చిలో దేశంలోకి దిగుమతైన ఇన్ఫెక్షన్లను గుర్తించడంలో విఫలమయ్యాయని స్పష్టంగా అర్ధమవుతోంది. అందువల్లే తొలి రెండు మాసాల్లోనే ఇంత పెద్ద సంఖ్యలో కేసులు పెరిగాయన్నది వాస్తవం.

మూడవది, దేశంలోనే అత్యంత అధికంగా కేరళలో పరీక్షలు నిర్వహించారు. ప్రతి లక్ష మందికి 78 వేల మందికి పరీక్షలు చేశారు. ఈ విషయంలో జాతీయ సగటు 33 వేలుగానే వుంది (రాష్ట్రాల్లో అయితే 30 వేల నుండి 60 వేల మధ్య వరకు వుంది). అధికంగా పరీక్షలు నిర్వహించడమంటే మరిన్ని ఇన్ఫెక్షన్లు కనుగొనడమే. నాల్గవది, అన్ని రాష్ట్రాల్లోకెల్లా కేరళలో అత్యంత తక్కువ యాంటీబాడీలు (44 శాతం) వుండడం. ఇటీవల నిర్వహించిన సీరో సర్వేలో ఈ విషయం స్పష్టమైంది. అంటే, 2020, 2021 వేవ్‌లు (జూన్ 2021 వరకు) రెండింటి లోనూ లక్షలాది ఇన్ఫెక్షన్లను నివారించడంలో కేరళ విజయం సాధించిందనేది దీనితో స్పష్టమైంది.

# జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు

**- త్వరలోనే మీడియా అవార్డులు ప్రధానం - ప్రతిభ కు ప్రోత్సాహము నిర్వహణ కు ఏర్పాట్లు**




విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రతీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావులు తెలిపారు . ఈ మేరకు బుధవారం దాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లల్లో ప్రతిభాపాటవాలు వెలికి తీసేందుకు ప్రతి ఏటా క్రమంతప్పకుండా ఎల్.కె.జి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉపకార వేతనాలు అందజేస్తున్నామన్నారు. ఎంసెట్లో కూడా ఒకరిని ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు. స్టేట్, సీబీఎస్ఇ కేటగిరీల కింద ఉపకార వేతనాలు పంపిణి చెయ్యడం జరుగుతుందని, కావున ఉపకార వేతనాల కోసం ఫోరం సభ్యులు తమ దరఖాస్తులో వివరాలు పొందు పరిచి, రెండు ఫోటోలు, మార్కులు (గ్రేడ్ తో) జాబితాను డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ పనివేళల్లో అందజేయాలని వీరు కోరారు. త్వరలో ఆంధ్రా యూనివర్సిటీ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. ఇతర వివరాలు కోసం ఉపకార వేతనాలు కమిటీ ఛైర్మన్ గంట్ల శ్రీను బాబు ఫోన్ నెంబర్ 800800 4763 లో సంప్రదించవచ్చునన్నారు. ఆయా విభాగాల కు సంబంధించి కో ఛైర్మన్ లుగా నానాజీ, దాడి రవి కుమార్, పిఎన్ మూర్తి, కార్యవర్గ సభ్యులు వ్యవహరిస్తారన్నారు.

**మీడియా అవార్డులకు ఏర్పాట్లు :**

జర్నలిజంలో వేర్వేరు రంగాల్లో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన పలువురు జర్నలిస్టులకు ప్రతిభకు ప్రోత్సాహం పేరిట మీడియా అవార్డులను అందజేయనున్నట్లు అవార్డుల కమిటీ ఛైర్మన్ ఆర్.నాగరాజు పట్నాయక్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులుతో పాటు రెండేళ్లుగా వెబ్ చానల్స్ జర్నలిస్టులకు అవార్డులు, ఎంపికలో ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకమైన కపిలగోపాలరావు, మసూన మాష్టారు. అవార్డులుతో పాటు పలు కేటగిరిల కింద అతిథులు చేతులు మీదుగా నగదు బహుమతితో పాటు ఘనంగా సత్కరించి అవార్డులను అందజేస్తామన్నారు.

ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చెప్పారు. ప్రతీ ఏటా ప్రతిభ చూపిన జర్నలిస్టులను గుర్తించాలన్నది వైజాగ్ జర్నలిస్టుల ఫోరం లక్ష్యమని వివరించారు. ఇప్పటి వరకు అనేక మంది జర్నలిస్టులను గుర్తించి ప్రోత్సహించిన ఘనత ఫోరంకే దక్కుతుందన్నారు.

# ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం

**- 14వ వార్డు ఏ.ఎస్.ఆర్ నగర్, బిలాల్ కాలనీల్లో తాగునీరు పంపిణీ కోసం 4.98 లక్షలు మంజూరు చేయించిన అనిల్ కుమార్ రాజు**



సీతమ్మధార : జీవీఎంసీ ఎన్నికల సమయంలో వార్డ్ పర్యటన లో భాగంగా రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, ఈ ప్రాంతంలో యేళ్ళ తరబడి వున్న తాగునీరు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ నెడ్ క్యాప్ ఛైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు ఆదేశాలతో 14వ వార్డు ఏ.ఎస్.ఆర్ నగర్, బిలాల్ కాలనీల్లో తాగునీరు పంపిణీ కోసం వాటర్ ట్యాంక్ లు, పైప్ లైన్ వేయుటకు 4.98 లక్షలు మంజూరు చేయించారు. ఇందులో భాగంగా 14వ కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు ఈ ప్రాంతంలో పర్యటించి పైప్ లైన్ వేయాల్సిన ప్రాంతాలను పరిశీలించారు.

కార్యక్రమంలో ఏ.ఈ రహీమ్, వైఎస్సార్సీపీ నాయకులు వడ్డి అప్పన్న, సింహాచలం, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నికల్ ప్రవేశాలు పూర్తి ..




కంచరపాలెం : పాలిటెక్నికల్ ప్రవేశాల కొరకు విశాఖ జిల్లాలో బుధవారం నిర్వహించిన పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష లో విద్యార్థినీ విద్యార్థులు మొత్తం 11 వేల 392 మంది రిజిస్టర్ చేసుకో గా పది వేల ఐదు వందల అరవై తొమ్మిది మంది హాజరైనట్లు ప్రభుత్వ పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ ఫణింద్ర ప్రసాద్ తెలిపారు రిజిస్టర్ చేసుకున్న వారిలో మొత్తం 823 మంది హాజరు కాలేదన్నారు ఈ పరీక్షకు బాలురు 8056 మంది కి గాను 7500 28 మంది హాజరయ్యారు అన్నారు అలాగే బాలికలు 3336 మందికి గాను మూడు వేల 41 మంది పరీక్షలో పాల్గొన్నట్లు తెలిపారు పరీక్షకు హాజరు కాని వారు బాలురు 528 మంది కాగా బాలికలు 295 మంది హాజరు కాలేదని ఆయన తెలిపారు.

## అర్హులైన వారికి అందరికి సక్రమంగా అందేలా చూడాలని

చేశారన్నారు. దేశంలో ఎక్కడైనా వెనుకబడిన వర్గాల వారికి అన్యాయం జరిగితే కమిషన్ వెంటనే స్పందిస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ నియామకాలలో, యూనివర్సిటీలు ,కళాశాలలో రిజర్వేషన్లను పాటించడం ద్వారా ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలన్నారు.ఎక్కడైనా రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా జరిగినట్లు తమ దృష్టికి వస్తే కమిషన్ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. తాసిల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు సర్టిఫికెట్ల కొరకు వచ్చే విద్యార్థులను ఇబ్బందికి గురి చేయవద్దని అన్ని పరిశీలించి జారీ చేయాల్సిందిగా సూచించారు. వెనుకబడిన కులాల వారు వారికి అన్యాయం జరిగి ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వస్తే వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి, నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలసిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పేదవాళ్ల మీద తప్పుడు కేసులు బనాయిస్తే వాటిపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్స్ ఉండి చదివే విద్యార్థులకు మంచి వసతులను కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలన్నింటినీ బీసీ వర్గాలకు కూడా చేరే విధంగా చూడాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణాలను చేపట్టి అర్హులందరికీ అందజేయాలన్నారు. మురికివాడలు ,ఫుట్ పాత్ ల మీద జీవిస్తున్న వారికి కూడా నివాసయోగ్యాలను కల్పించాలన్నారు. సంచార జాతుల స్థితిగతులు దైన్యంగా ఉన్నాయని వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మైల్ పథకం జిల్లాలో సక్రమంగా అమలు జరుగుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ తో మృతి చెందిన కుటుంబాలకు ఈ పథకాన్ని పక్కాగా అమలు జరగాలన్నారు . జిల్లాలో ఎంత మందికి ఈ పథకం లబ్ధి చేకూరిందని బీసీ సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి సంబంధించి అన్యాక్రాంతమైన భూములు,ఆక్రమణలకు గురైన వారి స్థలాలు తదితర ఫిర్యాదులను పరిశీలించి తక్షణ పరిష్కారం చేపడతామని

కమిషన్ సభ్యులకు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 53 బీ సీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్లో 6,250 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు.40 హాస్టల్స్ ప్రభుత్వ భవనాల్లో, 11హాస్టల్స్ ప్రైవేట్ భవనాల్లో,రెండు రెంట్ ఫ్రీ భవనాల్లో నడుస్తున్నాయన్నారు. బీ సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ 30 ఉన్నాయని,3వేల స్ట్రేంగ్త్ ఉన్నారన్నారు. జగనన్న విద్యా దీవెన కింద (ఫీజు రియంబర్స్మెంట్ ) పథకం కింద 76,265 మంది బీ సి, ఈ బీ సి,కాపు విద్యార్థులకు రెండు త్రైమాసికాలకు రూ.98,09,91,464/-లు అందించడం జరిగిందన్నారు. జగన్ అన్న వసతి దీవెన పథకం కింద 77,443 మంది విద్యార్థులకు రూ.72,69,37,500/- లు మొదటి త్రైమాసికంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పెంటోజిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల సంక్షేమం కోసం నవరత్నాలు లో స్వయం ఉపాధి పథకాలు జగనన్న చేదోడు, వైయస్సార్ కాపు నేస్తం, వైయస్సార్ చేయూత, మినీ ట్రక్ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ లను అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాల ద్వారా అర్హులైన వెనుక బడిన తరగతుల వారు లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి పి వి ఎన్ మాధవ్ , జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి, నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# స్కూళ్ల పునఃప్రారంభంపై ఉన్నతాధికారులతో కేంద్ర విద్యామంత్రి సమీక్ష

పరిస్థితి ఎలా ఉంది తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అదేవిధంగా ఈ నెల చివరికల్లా దేశంలోని అన్ని పాఠశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా రోడ్‌మ్యాప్ సిద్ధం చేయడంలో సాధ్యాసాధ్యాలపై కూడా సమావేశంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చర్చించారు.

# సన్మార్గమే నిర్ధేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



### ఇటీవల మరణించిన కొట్టగుళ్ళి రాజారావు మాష్టారు కుటుంబాన్ని పరామర్శించిన
## పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు : పాడేరు మండలం లో గుడివాడ లోని, ఇటీవల మరణించిన కొట్టగుళ్ళి రాజారావు మాష్టారు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన గౌరవ పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మీకు ఏ కష్టం వచ్చినా నేను న్నానని మరిచి పోవద్దని ఆ కుటుంబ సభ్యులకు భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో లో గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెడి కల్ బోర్డు సభ్యులు డా.తమర్భ నర్సింగరావు పాల్గొన్నారు.

# ఫార్మశీ కళాశాల హాస్టల్ ప్రారంభం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల విద్యార్థినులకు ఏర్పాటు చేసిన నూతన హాస్టల్ సముదాయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. 60 మంది విద్యార్థినులకు ఉపయుక్తంగా నిర్మించిన భవనాన్ని ఫార్మశీ కళాశాలకు అందజేశారు. రెండో దశలో మరో రెండు అంతస్థులు నిర్మాణం చేస్తామని వీసీ తెలిపారు. దీనికి సంబంధించిన పనులను సైతం త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఫార్మశీ కోర్సుల్లో విద్యార్థినుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, దీనిని దృష్టిలో ఉంచుకుని అదనపు హాస్టల్ నిర్మాణా లను చేపడుతున్నామన్నారు. విద్యార్థినులకు ఉపయుక్తంగా మరిన్ని వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్, చీఫ్ వార్డెన్ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ ఏ. క్రిష్ణమంజరి పవార్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, జేమ్స్ స్టీఫెన్, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ , యూనివర్సిటీ ఇంజనీర్ శంకర రావు, డీన్ ఆచార్య వజీర్ మహ్మద్, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, ఫార్మశీ కళాశాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో....

## ఐ.టి.ఐ లో ప్రవేశాలు పూర్తి




కంచరపాలెం : విశాఖపట్నం జిల్లాలో గల 08 ప్రభుత్వ మరియు 60 ప్రైవేటు ఐ.టి.ఐ లలో 2021 ఆగష్టు విద్యాసంవత్సరం లో వివిధ ట్రేడ్ లలో ప్రవేశాల కొరకు గత నెల 27 నుండి ఈ నెల 1 వ తేది బుధవారం వరకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు మొత్తం 2805 అభ్యర్థులు కౌన్సిలింగ్ కు హాజరు అవగా అందులో వారి ర్యాంకు మరియు మెరిట్ ప్రకారం 846 మంది ప్రభుత్వ ఐ.టి.ఐ.ల లోను 40 మంది ప్రైవేటు ఐ.టి.ఐ.ల లోను ప్రవేశం పొంది నట్లు ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ జె.శ్రీకాంత్ తెలిపారు.

# పాడేరు నడిబొడ్డున అంగన్వాడీ గుడ్లు ఆరుబయట అమ్మకాలు..






పాడేరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవంతకరమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, పాలు, గ్రుడ్లు పంపిణీ చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న గ్రుడ్లు ఆయా కేంద్రాల లబ్ధిదారులకు అందించకుండా గ్రుడ్లు, పాలు పక్కదారి పడుతున్నాయని, బహిరంగ మార్కెట్లులో అంగన్వాడీ గ్రుడ్లు, పాలు అమ్ముడుపోతున్నాయని గట్టి ఆరోపణలు వినిపించాయి.దింతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గ్రుడ్లుపై ఐసీడీస్ ముద్ర వేసి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, ఐసీడీఎస్ అధికారులు ప్రత్యక చర్యలు చేపట్టాయి. ఐసీడీఎస్ ఉన్నతాధి కారులు అదేశాలు భేఖాతారు చేస్తూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన గ్రుడ్లు బహిరంగ మార్కెట్లు విక్రయాలకు తరలిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు గ్రుడ్లు, పాలు సరఫరాను వెండర్ వ్యవస్థ ద్వారా పంఫిణీ చేస్తున్నారు. విశాఖ జిల్లా పాడేరు మండల పరిధిలోని 26 పంచాయతి పరిధిలోని 184 అంగన్వాడీ కేంద్రాలకు వెండర్ వ్యవస్థతో గ్రుడ్లు పంఫిణీ చేస్తున్నారు. ఒక్క నెలలో ఆయా అంగన్వాడీ కేంద్రాలకు సుమారుగా ఒక లక్ష గ్రుడ్లను పంఫిణీ చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ కావాల్సిన ఐసీడీఎస్ ముద్రను గుర్తించి గ్రుడ్లు పట్టణంలోని బేకరీ, హోటల్ వద్ద విరివిగా లభ్యమవుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు పంఫిణీ కావాల్సిన గ్రుడ్లు ,బహిరంగ మార్కెట్లు వద్ద లభ్యంకావటం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెల ఇండెంట్ ప్రకారం ఐసీడీఎస్ అధికారులు పర్యవేక్షణలో గ్రుడ్లు పంఫిణీ జరగాలి, కరోన పరిస్థితుల్లో ప్రభావ నేఫధ్యంలో, అంగన్వాడీ కేంద్రాలకు పంఫిణీ చేయాల్సిన గ్రుడ్లు పక్కదారి పట్టిస్తు, సందడిలో సడెమియా అంగన్వాడీ సరుకులు పక్కదారి పట్టించి బహిరంగంగా మార్కెట్లు విక్రయాలు చేస్తూ సొమ్మును చేసుకుంటున్నారు. ఐసీ డీఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలు నిర్వాహకులు కాసులకు కక్కుర్తి పడి అంగన్వాడీ చిన్నారులకు, గర్భిణీలకు అందించాల్సిన పౌష్టికాహారన్ని అందించకుండా పూర్తిగా పక్కదారి పట్టిస్తున్నా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలను సరఫరా చేసే సరుకులు, గ్రుడ్లు,పాలు పంఫిణీ అవుతుందా, లబ్ధిదారులకు సక్రమంగా అందుతుందా, లేదానిది, పర్యవేక్షణ చేయాల్సి ఉంది, కానీ ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ పూర్తిగా గాలికొది లేశారు. ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే అంగన్వాడీ కేంద్రాలకు పంఫిణీ చేయాల్సిన గ్రుడ్లు బహిరంగ మార్కెట్లు, బేకరీ షాపులు, హోటల్ వద్ద లభ్యమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాల సరుకులు, గ్రుడ్లు, పక్కదారి పట్టిస్తున్న, అంగన్వాడీ కేంద్రాల నిర్వహకులు, ఐసీడీఎస్ అధికారులు, వెండర్ వ్యవస్థపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### వినాయక చవితికి
## మండపాలు ఏర్పాటు చేయవద్దు
### గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు

గొలుగొండ : వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేయవద్దని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కరోనా థర్డ్‌వేవ్ పొంచి ఉన్న నేపధ్యంలో గ్రామాల్లో ఎక్కడ మండపాలు ఏర్పాటు చేయవద్దన్నారు. ఇళ్ల వద్దే పండుగ జరుపుకోవాలన్నారు. వినాయక చవితి సందర్భంగా చందాలు వసూలు చేయవద్దన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

### ఎస్‌బిఐ యూనియన్
## రెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




గొలుగొండ : ఎస్‌బిఐ అంధ్రప్రదేశ్ విజయవాడ యూనియన్ అనకాపల్లి రీజియన్ అధ్వర్యంలో గొలుగొండ ఎస్‌బి శాఖలో యూనియన్ రెండవ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రి మాడ్యూల్ రీజనల్ సెక్రటరీ పైల ప్రసాద్ అధ్వర్యంలో సిబ్బందితో కలసి కేక్ కట్ చేసారు. రెండు రాష్ట్రాల్లో ఏర్పాటు తర్వాత విజయవాడ యూని యన్ సెప్టెంబర్ 1న ఏర్పాటు జరిగిందన్నారు. రెండవ వార్షికోత్సవం జరుపుకున్నట్లు తెలిపారు. యూనియన్ సెక్రెటరీ చంద్రశేఖర్ అధ్వర్యంలో అన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పాత్రికేయులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సబ్బంది పాల్గొన్నారు.

# చూసే చూపుని బట్టే మంచితనం మరుగున పడుతోంది

- జాప్ ఆధ్వర్యంలో విలేకరుల శిక్షణ తరగతులు లో పాల్గొన్న ఏఎస్‌పి మణికంఠ చందోల్
- నర్సీపట్నం ప్రెస్ క్లబ్(జాప్) అధ్యక్షునిగా కే కోటి (మాకవరపాలెం) ఏకగ్రీవంగా ఎన్నిక
- విశిష్ట అతిథిగా హాజరైన జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ రెడ్డి.




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మనిషి ఏదైనా విషయాన్ని చూసే చూపులు బట్టే మంచితనం మరుగున పడుతుందని, సమాజంలో వాస్తవ పరిస్థితులను ప్రసారం చేయడంతో పాటు వార్తలను ప్రచురించే ముందు నిజ నిర్ధారణ చేసుకోవడం పాత్రికేయుల ప్రథమ కర్తవ్యమని నర్సీపట్నం ఏ యస్పి మణికంఠ చందోల్ సూచించారు. విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి వేణు అధ్యక్షతన జర్నలిస్టుకు శిక్షణా తరగతులు జరిగాయి. సమావేశానికి విశిష్ట అతిథులుగా జాప్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ రెడ్డి నర్సీపట్నం ఏ ఎస్ పి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరల్ వార్తలకు ప్రాధాన్యం ఇస్తూనే.. ఈ వార్తను వైరల్ చేయాలనే ఉద్దేశంతో సమాజానికి చెడును, దాని కోణాన్ని చూపించే పరిస్తితిపై విలేకరులు పునరాలోచించాలని ఆయన కోరారు. ప్రతి వృత్తులోను డిగ్నిటీ ఆఫ్ లేబర్ ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. ఒక వ్యక్తి తప్పు చేశారని సదరు డిపార్ట్మెంట్ ని నిందించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలు తనకు తెలుసునన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం గాలికి వదిలేసాయి అన్నారు. ప్రభుత్వ ప్రచారాలకు ప్రాధాన్యతకే ఇస్తూ కనీసం కార్మికుల కంటే విలేకరులను పరిగణలోకి తీసుకోలేదన్నారు. ముందుగా విలేఖరి వృత్తి నైపుణ్యం తో పాటు కుటుంబ పోషణకు కూడా న్యాయబద్ధంగా సమాజానికి హితవు పలికే విధంగా వ్యవహరించాల్సిన బాధ్యత తనపై ఉందని విషయం గుర్తించాలి అని ఆయన అన్నారు. యూనియన్ నర్సీపట్నం డివిజన్ లో బలంగా ఉండటం చూసి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామకృష్ణ , నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే కోటి (మాకవరపాలెం) కార్యదర్శి డాన్ అనే శ్రీధర్, గౌరవ అధ్యక్షులు విరమణ, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు మార్తి అప్పలరాజు, అధ్యక్షులు జి రాజు ,కార్యదర్శి లంక శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తక్కువ ఖర్చుతో చేసుకోవచ్చు

### చింతపల్లి ఐసిడిఎస్ ఏసిడిపిఓ శ్రీ గౌరీ, లంబసింగి సెక్టార్లో పోషకాహార మాసోత్సవం ప్రారంభం



విశాఖపట్నం జిల్లా (చింతపల్లి) : తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసు కోవడం పట్ల మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసిడిపిఓ శ్రీ గౌరీ సూచించారు. బుధవారం పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమాన్ని ఆమె లంబసింగి సెంటర్లో లాంఛనంగా ప్రారంభించారు. రావి మానుపాకలు అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం లో అనేక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తక్కువ ఖర్చుతో తయారు చేసుకునే విధానం ఆమె వారికి విశదీకరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న ఫోర్టఫైడ్ రైస్ లో ఉన్న పోషక విలువలపై ఆమె అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసి డిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ ఐ.సత్యవతి అంగ న్వాడీ కార్యకర్తలు పెద్దమ్మ,గంగ, కుమారి,దేవి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మితే నిలబడే స్టార్ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

### జన్మదిన వేడుకుల్లో గండి, మాసవరపు, కెవిఆర్





పరవాడ : నమ్మితే నిలబడే స్టార్ మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి అని గండి బాబ్జీ తనయుడు సబ్బవరం జడ్పిటిసీ అభ్యర్ధి గండిరవికుమార్ ,పరవాడ మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కన్నూరు వెంకటరమణ అన్నారు. బుధవారము వాడచీపురుపల్లిలో కన్నూరు వెంకటరమణ నేత్రత్వంలో మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు సారధ్యంలో జరిగిన గండి బాబ్జి జన్మదిన వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి . నాయకులు, కార్యకర్తలు మద్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరము మాజీ ఎమ్మేల్యే గండి బాబ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అయన జన్మదినం సందర్భంగా పారిశుధ్యకార్మికులుకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. అనంతరము వక్తలు మాట్లడుతూ కార్యకర్తలుకు కష్టం వస్తే నీను ఉన్నా అంటూ భరోసా కల్పించే వ్యక్తి ఒక్క మాజీ ఎమ్మేల్యే గండిబాబ్జి అని అన్నారు. అయన ఇటువంటీ జన్మదిన వేడుకులు మరిన్నీజరిపికోవాలీ అని, అయన ఎంచుకున్న రాజకీయ రంగంలో ఉన్నతపథవులు అశించాలి అని అకాక్షించారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లాలం ఈశ్వరావు,నాయుడు పాలెం మాజీ ఎంపిటిసి శ్రీరామూర్తి,మంత్రిగిరీ ప్రసాద్ ,ఎమ్ ఎమ్ నాయుడు మరియు నాయకులు,కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

# అమెరికన్ కార్నర్ పనులు పరిశీలించిన వీసీ

## - ఇంటీరియర్ డిజైనింగ్ పనులు ప్రారంభం - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి





ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అమెరికన్ కాన్సులేట్ నూతనంగా ఏర్పాటు చేస్తున్న అమెరికన్ కార్నర్ ఏర్పాటు పనులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఉదయం పరిశీలించారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం మెదటి అంతస్థులో ఏర్పాటు చేస్తున్న అమెరికన్ కార్నర్ సముదాయాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అమెరికన్ ఎంబసీ అధికారులు సూచించిన విధంగా దీనిని తీర్చిదిద్దాలని వీసీ సూచించారు. ఇంటీరియర్ డిజైన్, ఇతర సదుపాయాలను సత్వరం కల్పించాలని ఆదేశించారు. పనులు పది రోజుల్లో పూర్తిచేసే విధంగా ప్రణాళిక సిద్దం చేసుకుని, అమలు జరపాలని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, అమెరికన్ కాన్సులేట్ మీడియా అడ్వయిజర్ మెహమ్మద్ అబ్దుల్ బసిత్, కల్చరల్ ఎఫైర్స్ అడ్వయిజర్ సలీల్ కదిర్, కల్చరల్ ఎఫైర్స్ స్పెషలిస్ట్ జోయి క్రిష్టొఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎసియస్ చైర్మన్ రాజు జన్మదిన వేడుకులు



పరవాడ: పిఎసియస్ చైర్మన్ మరియు వాడచీపురుపల్లి వైసీపీ కన్వీనర్ బురధరాజు జన్మదిన వేడుకులు మంగళవారం అయన స్వగ్రహంలో అంగరంఘ వైభవంగా జరిగాయి. అయనకు వైసిపి సినియర్ నాయకులు బండి ముత్యాలు, పెందుర్తి మార్కెట్ కమిటి మెంబర్ దళాయి లక్ష్మిజీ రాము, వెంపాడ శ్రీనువాస్ రెడ్డి, యమహనాయుడు, బండారు కృష్ణబాబు, ఎమ్ శివ తథితర్లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము పలువురు వక్తలు మాట్లడుతూ బురధరాజు యువతకు అదర్శమనీ అన్నారు. అయన ఇటువంటీ జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలి అని, రానున్న రోజుల్లో మరిన్నీ పదవులు పొందాలి అని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల తనిఖీ ...



కంచరపాలెం : రవాణాశాఖ ఆధ్వర్యంలో అదికారులు నగరంలో బుదవారం విస్తృతంగా స్కూల్ బస్సు ల తనిఖీ లు చేపట్టారు. ఈ మేరకు నగరంలో కోవిడ్ కారణంగా మూతపడ్డ పాఠశాలలు నేటి నుండి తెరుచుకువడంతో పాఠశాల ల కు సంబందించి బస్సు ల సామర్థ్యం గురించి తనిఖీ లు చేపటినట్లు తెలుస్తుంది. రోడ్డుమీదికొచ్చే పాఠశాలల బస్సులకు ఎఫ్ సీలు ఉన్నాయా లేదన్న దానిపై తనిఖీలు చేపట్టేం దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీటీసీ రాజారత్నం పేర్కొన్నారు. ఆర్టీవోల ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేశామని ఇప్పటికే స్కూల్ బస్సుల సామర్థ్య పరీక్ష లపై యాజమాన్యాలతో గత వారమే సమావేశం నిర్వహించాం. రోడ్డు పైకి తెచ్చే ప్రతి బస్సుకు తప్పని సరిగా ఎఫ్సీ ఉండాలని చెప్పడం జరిగిందన్నారు.

## నారాయణరాజుపేట
# రేషన్ డీలర్ బెదిరింపులపై ఫిర్యాదు

మాకవరపాలెం : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని, పోలీసులకు అప్పగించామని తమపై కక్ష పెంచుకొని, సెప్టెంబర్ నుంచి రేషన్ ఇవ్వనని బెదిరిస్తున్న నారాయణరాజుపేట డీలర్‌పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన గుర్రం వెంకటరమణ తదితరులు తహశీల్దార్ రాణీఅమ్మాజికి ఫిర్యాదు చేశారు. ఆగస్టు 27వ తేదీ రాత్రి రేషన్ డిపో నుంచి ఆటోలోకి బియ్యం లోడు చేసి తరలిస్తుండగా అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో వచ్చే నెల నుంచి రేషన్ బియ్యం ఇవ్వనని, అంతేకాక రేషన్ బియ్యం తనకు విక్రయించని 20 మందికి చెందిన కార్డులు తొలగించానని ఫోన్‌లో బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తహశీల్దార్ స్పందిస్తూ పట్టుబడిన రేషన్ బియ్యంపై విచారణ పూర్తయిన వెంటనే డీలర్‌పై కేసు నమోదు చేస్తామన్నారు.

# ఎన్నికల హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆరోపణ



భీమునిపట్నం : రెండున్న రేళ్లలో 9069 కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచి వైసీపీ ప్రభుత్వం ప్రజలనెత్తిన బారం పోపిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆరోపించారు. స్థానిక టి డీ పి కార్యాలయం లో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా విద్యుత్ చార్జీలు తగించలేదనీ విని యోగదారుల మీద వేల కోట్ల రూపా యలు పెనుభారం మోపారని అన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచా రని, 5వ సారి పెంచి మరొక 3369 కోట్ల రూపాయలు పెనుభారం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని, దేశంలో ఇతర రాష్ట్రంలో కంటే ఈ రాష్టం లోనే విద్యుత్ చార్జీలు అధికమని అన్నారు. కరోనా కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే వ్యవసాయ మోటార్లు రైతుల జీవితాలతో చెలగాట మాడినట్లేనని గంటా నూకరాజు అన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో అస్తవ్యస్తంగా ఉన్న ప్రజా జీవితాలపై విద్యుత్ చార్జీలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేయించిన ఎంపీ మాధవి



కొయ్యూరు : కొయ్యూరు మండలం అంతాడ పంచాయితీ ఎద్దుమామిడి గ్రామంలో గత కొన్ని రోజులుగా చేతి బోరు పంపు సక్రమంగా వనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు నీటి కొరకు బాగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్థానికంగా ఉన్న యువకుడు అరకు ఎంపి గొడ్డేటి మాధవికి సామాజిక మాధ్యమం ద్వారా సమస్య తెలిపిన వెంటనే స్పందించిన ఎంపీ ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ, కొయ్యూరు ఎంపిడిఒలతో ఫోన్‌లో మాట్లాడారు. దీంతో సంబంధిత సిబ్బంది ఎద్దు మామిడి గ్రామానికి వెళ్లి నీటి బోరు పంపు రిపేరు చేయటం జరిగింది. దీంతో ఎంపి మాధవికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ తన పరిధిలో ఏ సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి



అచ్యుతాపురం: గర్భిణిలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. బుదవారం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎమ్.ఎన్.రాణి, అంగన్‌వాడీ టిచర్లు, ఆశా వర్కర్లు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహార మహోత్సవాల్లో భాగంగా నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గొలుగొండ మండలం చీడిగుమ్మల, ఎర్రవరం, పోలవరం గ్రామాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు అంతా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు జరిపారు.

## 2వ వార్డు సమస్యలపై
# వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి

భీమునిపట్నం : జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమీషనర్ సృజనని బుధవారం 2వ వార్డు కార్పొరేటర్ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయిన గాడు చిన్ని కుమారి లక్ష్మి కలిసి 2వ వార్డు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 2వ వార్డులో రెండు. ఆర్ ఓ ప్లాంట్ల ఏర్పాటుకు బాలవికాస త్రాగునీటి శుద్దీకరణ పథకం అనే స్వచ్చంద సంస్థ సహకరిస్తున్న సందర్భంలో వాటి అనుమతులకై వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సమావేశము



పాడేరు : పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాడేరు నియోజకవర్గ సమావేశము జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మరియు గౌరవనీయులు ఆంధ్ర రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మరియు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ నరసింగరావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ బలోపేతం కొరకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈరోజు మోదపల్లి పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ కుర్ర మంగమ్మ మరియు వార్డు మెంబర్స్ తో కలిసి గౌరవనీయులు పాడేరు శాసనసభ సభ్యు రాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైయస్ఆర్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల యువజన విభాగం అధ్య క్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలు తొలగింపు



పరవాడ : పరవాడ మండలము ధర్మారాయుడు పేట జంక్షన్ నుంచి రేఖవానిపాలెం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలను స్థానిక సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు ఆధ్వర్యాన బుధవారం జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ధర్మారాయుడు పేట జంక్షన్ నుంచి కొత్త వెన్నెలపాలెం, ఎస్.సి కోలని, రావాడ, రేఖవాని పాలెం, గొల్లగుంట గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలకు సాగిస్తున్నారని అంతేకాకుండా చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన విద్యార్థులు ధర్మారాయుడుపేట ఉన్నత పాఠశాలకు సైకిళ్ళపై ప్రయాణం చేస్తున్నారని ఈ గ్రామాల మీదగా ఉన్న రోడ్డులో ఎక్కువగా మలుపులు ఉన్నాయని పిచ్చిమొక్కలు, తుప్పలు ఏపుగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆవకాశ ముండటంతో పాటు, ఈ రోడ్డు మార్గం గుండా విద్యుత్ స్తంభాలు ఉండడంతో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగులు తున్నాయని దీనితో విద్యుత్ అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని ముందస్తుగా ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా ఉండేం దుకు తొలగిస్తున్నట్లు చెప్పారు. రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, తుప్పలు తొలగించడంతో వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 3న శరభన్నపాలెంలో
# కేంద్ర మంత్రి రాక



కొయ్యూరు : ఈ నెల 3వ తేదిన కేంద్ర మంత్రి, పార్లమెంట్ వ్యవహారాలశాఖ మురళీధరన్ బిజెపి నాయకులు లోకులగాంధీ అకాల మరణంతో శరభన్నపాలెంలో జరుగు పెద్దకర్మ కార్యక్రమానికి రానున్నట్లు అరకు జిల్లా గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, జిల్లా గిరిజన మోర్చ కార్యదర్శి రీమల చంద్రరావు, కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పల రాజు తెలిపారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రితో పాటు జాతీయ సంఘటన మంత్రి శివప్రకాష్‌జీ కూడా వస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎస్.మాధవ్, రాజ్యసభ సభ్యులు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండలాధ్యక్షులు బండ్ల చిరంజీవి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శ్రావణ మాసం నెల రోజులు నిర్వహించు కుంకుమార్చన లలో నేడు ప్రత్యక్షంగా 16 మంది మరియు పోస్టల్ ద్వారా 12 మంది పాల్గొనుట జరిగినది.

# భీమిలి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం

భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయం లో భీమిలి జోన్ పరిధి లో ఉన్నటువంటి వార్డుల లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి డిఏఎన్ రాజు, స్థానిక నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ ఎస్ వి రమణ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ ప్రెసిడెంట్ పాసి నరసింహ రావు రెండో వార్డు ప్రెసిడెంట్ నీలకంఠం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సైనికుడు రొప్పల ప్రసాద్ ను మోసం చేసి పెళ్లి చేసుకున్న రోహిణి పై కఠిన చర్యలు తీసుకోవాలి

## - మాజీ సైనికుల సంక్షేమ సంఘం డిమాండ్




గాజువాక : సైనికుడు రొప్పల ప్రసాద్ ని మోసం చేసి పెళ్లి చేసుకుని దిశా పోలీస్ కేసు పెట్టిన రేణుకా వైఖరిపై నిరసనగా ప్రసాద్ కి న్యాయం చేయాలని విశాఖపట్నం మాజీ సైనికుల సంఖ్య సంఘం ఆధ్వర్యంలో అగనంపూడి కాలనీ కొండయ్య వలస గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి ప్లేకార్డు పట్టుకొన ఫ్లెక్సీ బ్యానర్ తో ప్రసాద్ కు న్యాయం చేయాలని నినాదాలు ఇస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైనికుడు ప్రసాద్ మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి మిలటరీలో సర్వీస్ చేస్తున్నాను 2018 సంవత్సరంలో రేణుక అనే ఆమె ఫోన్ లో చాటింగ్ చేస్తూ ఆమె చెల్లిని ఫోటో ముందుగా వాట్సాప్ లో పెట్టింది తరువాత రేణుక ఎంట్రీ నన్ను పెళ్లి చేసుకోమని చెప్పినది పెళ్లయిన తర్వాత మా నాన్నగారు చనిపోయారని మా అమ్మగారు గుండె ఆపరేషన్ దఫా దఫాలుగా నా దగ్గర డబ్బులు తీసుకోవడం జరిగింది. నాకు ఉన్న ఆస్తులు అమ్మి తర్వాత డబ్బులు ఇస్తాను అని చెప్పి సుమారు కోటి రూపాయల వరకు నేను మా అక్క ఇల్లు తాకట్టు బంగారం బ్యాంకు రుణాల ద్వారా ఇచ్చాను. నాకు ఇటీవల ఆమె బండారం బయటపడింది.ఇప్పటికే మూడు పెళ్లిళ్లు చేసుకుని ఒక అమ్మాయిని కనీ నన్ను మోసం చేసి మోసం చేసింది. వాళ్ళ అమ్మ నాన్న బతికే ఉన్నారు వాళ్లకి ఏ జబ్బు లేదు అని తెలుసుకున్నాను. నా యొక్క ఆవేదన పోలీస్ కమిషనర్ కి తెలియ జేయడం చేయడం జరిగింది. అయినా గాజువాక పోలీస్ స్టేషన్ కి రిఫర్ చేయగా వారు రేణుక ని వాళ్ళ తల్లిదండ్రుల్ని పిలిచి మాట్లాడితే వారం రోజుల్లో సెటిల్మెంట్ చేసుకుంటావని చెప్పడం జరిగింది. రేణుక నా పై తప్పుడు కేసు పెట్టడం అన్యాయం మని, నేను నష్ట పోయిన సొమ్ము బంగారం ఇప్పించవలసింది గా పోలీసు వారిని కోరారు. మాజీ సైనికుల సంక్షేమం సంఘం నాయకులు కే. కనకారావు మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి సేవలు చేస్తున్నా సైనికుడు ప్రసాద్ ని వంచన చేసి రేణుక పెళ్లి చేసుకొని అతని యొక్క ఆస్తిని కాజేసి పరువు తీసిన ఆమెపై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సైనికుల రక్షణతో సమాజంలో మనము ప్రశాంతంగా బతుకుతున్నాము, అటువంటి సైనికులు ప్రసాద్ ను మోసం చేసిన రేణుక పై తగు చర్యలు తీసుకోవాలని స్త్రీ జాతికి కళంకం తెచ్చిన రేణుక లాంటి వారు భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు పనులు చేయకుండా సరైన గుణపాఠం చెప్పాలని తెలియజేశారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు విందుల సూర్యారావు సభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘీభావంగా విచ్చేసిన అగనంపూడి ఉద్యానవనం సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు ,ప్రజా వేగు పట్టా రామ అప్పారావు, అగనంపూడి సిడబ్ల్యూసి కార్యదర్శి వంకర రాము,విశాఖ జిల్లా ఎం బి సి వర్కింగ్ ప్రెసిడెంట్ తోకడ రాము, వైయస్ఆర్ సీపీ నాయకులు బలిరెడ్డి శ్రీను. ఎన్ జగన్నాథం, తెలుగుదేశం పార్టీ నాయకులు గంతకొరు అప్పారావు, వడ్డాది శీను, జనసేన పార్టీ నాయకులు బుద్ధి రెడ్డి అప్పారావు, దుల్లా గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దానబోయిన అప్పలనాయుడు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, విందుల సత్యనారాయణ, జి అప్పలరాజు, కే ఈశ్వరరావు, వి రాజు ,వి శ్రీనివాసరావు, వై నర్సింగరావు, ఏ అప్పారావు ,బీ మహేష్, వై శ్రీనివాసరావు, ఎ భరత్ ,ఎ శివాజీ ,డి కృష్ణ , ఎం నర్సింగరావు, కే నాగరాజు, సిహెచ్ సత్యనారాయణ, జి రమణ , దువ్వాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన.. 'శ్రీ కృష్ణ జన్మాష్టమి' వేడుకలు

**- ఘనంగా.. 'అన్నప్రసాద' వితరణ.. - మానవాళి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ.. - భక్తిశ్రద్ధలతో.. 'శాంతి హెూమం'..**



విశాఖ, వన్టౌన్లో ఉన్న..శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. మూడు రోజుల పాటు ఘనంగా జరిగిన.. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నేటితో ముగిశాయి. విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య గారి తనయుడు, ప్రముఖ సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు, కొణతాల శ్రీను, ప్రేమ సమాజం జగదీష్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మానవాళి సంక్షేమాన్నీ ఆశిస్తూ భక్తిశ్రద్ధలతో "శాంతి హెూమం"నిర్వహించారు. మధ్యాహ్నం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్త కోటి తరలి వచ్చి స్వామివారి అన్నప్రసాద స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా.. 'ఉట్టు కొట్టు'కార్యక్రమాన్ని హుషారుగా నిర్వహించారు.యువత ఉత్సాహంగా..ఉట్టు కొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉట్టి కొట్టేందుకు.. ఉరకలేస్తూ.. కేరింతలు కొడుతూ పోటీపడ్డారు.

# అర్హులైన వారందరికి పెన్షన్లను అందజేసిన

## 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర పెద్దలు రాజ్య సభ సభ్యులు గౌరవ శ్రీ వి విజయ సాయి రెడ్డి ఆశీస్సులు తో ఈ ఈ రోజు ఉదయం 7.00 గంటల కు మన 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పెన్షన్లు పండుగ చేశారు. ఈ సందర్భంగా 35 వ వార్డు ప్రజలు కి హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేశారు. పేదల అందరూ ఆనందంగా ఉందని ప్రతి నెలా ఒకటో తేదీన పండుగ వాతావరణం లా చేశారు మా జగన్ బాబు అన్నారు. తదనంతరం మన కార్పొరేటర్ చేతుల మీదుగా అర్హులైన అందరికి పెన్షన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మన జగన్ అన్న ప్రభుత్వం సంక్షేమ నికి నిలయంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఉందని పథకాలు అన్ని ప్రజలు కు సక్రమంగా అందడం వలన రాష్ట్ర ప్రజలు సుభిక్షం గా ఉన్నారు అని అన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ప్రజల్లోకి పార్టీ ని ఇంకా బలోపేతం చేసే దిశగా తీసుకెళ్తామని విల్లూరి భాస్కరరావు చెప్పారు.



# ఘనంగా శ్రీకృష్ణ ఆలయ శంకుస్థాపన కార్యక్రమం



దేవరాపల్లి : శ్రీకృష్ణుడు, హిందూమతంలో అర్చింపబడే ఒక దేవుడు. విష్ణువు పది అవతారాలలోఎనిమిదవ అవతారము. హిందూ పురాణాలలోను, తాత్త్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యం లోను, ఆచార పూజా సంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశు వులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువు గాను, గోపికల మనసు దోచుకున్నవాడిగాను యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకుని గాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహు విధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. అటువంటి మహా దేవుని దేవాలయం మండలంలోని నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేట గ్రామం సమీపాన శారదానది జివిఎంసి ఎడమ కాలువ కూతంత సమీపంలో శ్రీ కృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహెూత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంఘ స్థాపన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వవిప్ మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణా నికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలతో భావితరాలకు ఆధ్యాత్మిక, పెద్దల పట్ల గౌరవం మన తెలుగు సంప్రదా యాలు పై భావితరాలకు అవగాహన ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కే. విరేంద్ర యాదవ్,మెన్నల్లి వెంకటరమణ, బూరె బాబురావు, సిఐ కాగిత కనకమహాలక్ష్మి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు**
**- దేవరాపల్లిలో డిసిసిబి బ్యాంక్ సేవలు ప్రారంభం**
**- చైర్ పర్సన్ ను సత్కరించిన ప్రభుత్వ విప్ బూడి, సొసైటీ సిబ్బంది**





దేవరాపల్లి : రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రె డ్డి ద్యేయమని ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, డి సి సి బి జిల్లా చైర్పర్సన్ చింతకాయ అనిత సన్యాసి పాత్రుడు అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథిగృహం సమీపంలో బుధవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ కార్యాలయం, ఏటీఎం సెంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని పిఏసిఎస్ సొసైటీ బ్యాంక్ పరిధిలోని సభ్యులకు పలు రకాల రుణాలు సంబంధించిన చెక్కులను వారు అందజేశారు. జిల్లా డీసీసీబీ చైర్పర్సన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చింతకాయల అనిత సన్యాసి పాత్రుడు దంపతులను ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, డిసిసిబి సిబ్బంది తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి సి సి బి సీఈవో డి. వి. ఎం వర్మ, జిల్లా డైరెక్టర్ చల్లా సత్యనారాయణ మూర్తి, దేవరా పల్లి కలిగొట్ల, ములకలపల్లి, ఎమ్. అలమండ పిఏసిఎస్ అధ్యక్షులు దాసరి గోపి, చింతు రామారావు, బండార్ ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ జి. వి అప్పారావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరద రెడ్డి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పలు కేసుల్లో చోరీలకు పాల్పడిన ఐదుగురు అరెస్ట్..

**- బంగారం, మోటర్ బైకులు స్వాధీనం - వివరాలు వెల్లడించిన డిసిపి సురేష్ బాబు**

విశాఖపట్నం : పలు కేసుల్లో దొంగతనాలకు పాల్పడిన ఐదుగురిని, ఓ బాలుడిని అదుపులోకి తీసుకొని 3 పావు తులాల బంగారం, ఐదు మోటర్ బైక్ లను క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం మధ్యాహ్నం జరిగిన విలేకర్ల సమావేశంలో డిసిపి వి సురేష్ బాబు వివరాలను వెల్లడించారు.

-గోపాలపట్నం, లక్ష్మీ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న డి చంద్రమతి (92) అనే వృద్ధురాలు వద్దకు మంగళవారం ఉదయం ఓ బాలుడు (15) వెళ్లి మంచినీళ్లు అడిగాడు. ఇంట్లోకి వెళ్లి మంచినీళ్లు తేవడానికి వృద్ధురాలు లోపలకి వెళ్తుండగా బాలుడు ఆమె మెడలోని రెండున్నర తరాల బంగారు మంగళ సూత్రాన్ని లాక్కొని పారిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన గోపాలపట్నం క్రైమ్ పోలీసులు బాలుడిని పట్టుకొని బంగారం మంగళసూత్రంను స్వాధీనం చేసుకుని, అతనిని జువైనల్ హెూమ్కు తరలించారు.

-అదేవిధంగా గోపాలపట్నం నుండి పెందుర్తికి కే దేవి అనే మహిళ ఆటోలో ప్రయాణించింది. ఈ తరుణంలో అదే ఆటోలో ప్రయాణిస్తున్న తులసి అనే మహిళ ఆమె బ్యాగ్ లోని బంగారు గొలుసును తస్కరించిగా ఫిర్యాదు అందుకున్న పెందుర్తి క్రైమ్ పోలీసులు తులసీని అదుపులోకి తీసుకొని బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు.

-మోటర్ బైక్ లను చోరీ చేస్తున్న ముగ్గురిని టూ టౌన్ క్రైమ్ పోలీసులు పట్టుకొని నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు హరిబాబుతో పాటు మరో ముగ్గురు ద్విచక్ర వాహన చోదకులు తమ బైకులు చోరీకి గురయ్యాయని క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సి సి ఎస్ సి ఎ సి పి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో క్రైమ్ పోలీసులు చోరీకి పాల్పడిన కాకినాడకు చెందిన కే డేవిడ్, చోరీ బైక్లను ఖరీదు చేసిన ఎం ధర్మరాజు, పి కృష్ణలను అదుపులోకి తీసుకొని నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు. వీరిని పట్టుకోవడంలో క్రైమ్ ఎస్ఐ కె శ్రీను, హెచ్ సి లు జి రాము, హఫీజ్, అర్జున ప్రతిభ చూపారు.అదేవిధంగా మహారాణి పేట పరిధిలో ఈ ఏడాది ఏడో నెల 1న శర్మ అనే వ్యక్తి నోవటల్ ఐనాక్స్ వద్ద హెూండా యాక్టివా పార్క్ చేసాడు. అయితే అది చోరీకి గురికావడంతో స్థానిక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బైకులు తస్కరించిన సింహాచలం, సాయినగర్ కు చెందిన జి సూర్యను అదుపులోకి తీసుకొని, బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం కేసులలో స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ విలువ రూ. మూడు లక్షల 73వేలని డిసిపి సురేష్ బాబు తెలిపారు. కేసుల దర్యాప్తులో చురుగ్గా పని చేసిన క్రైమ్ సిఐలు సిహెచ్ సింహాద్రి నాయుడు, బి లూథర్ బాబు, ఎస్సైలు డీ కాంతారావు, కే శ్రీను, పి ఉమా వెంకటేశ్వరరావు, రాధాకృష్ణలను డి సి పి అభినందించారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏసిపి సిహెచ్ పెంటారావు, సి సి ఎస్ ఏసీపీ శ్రావణ్ కుమార్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## 4 నుంచి గీతంలో సైక్రియాటిక్ సొసైటీ

# 41వ వార్షిక సమావేశాలు

సాగర్‌నగర్ : మానసిక రగ్మతలకు చికిత్స అందించే వైద్యనిపుణుల సంఘం ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ 41వ వార్షిక సమావేశాలను సెప్టెంబర్ 4, 5 తేదీలలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ( జిమ్ సర్) సైక్రియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ నూకల శ్రీకృష్ణ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ తెలిపారు. ఆధునిక యుగంలో మారుతున్న సైక్రియాటిక్ చికిత్సా పద్దతులు అనేఅంశం పై ఈ సమావేశాలలో వైద్యనిపుణుల ప్రసంగాలు, వివిధ అంశాలపై చర్చలు ఉంటాయని వారు వెల్లడించారు. చిన్న పిల్లలు, యువతరం లో తలఎత్తే మానసిక సమస్యలు వాటి చికిత్సలో ఎదురవుతున్న సవాళ్ళు, డిజిటల్ కాలంలో వైద్యులు అనుసరించాల్సిన పద్దతులపై ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేశామన్నారు. సమావేశాలలో రెండవ రోజు మానసిక రుగ్మత నేరస్వభావం పై ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ప్రముఖ వైద్యనిపుణులు పాల్గొనున్నారని తెలిపారు. సైక్రియాటిస్ట్ నిపుణులుగా ఎదగాలనుకునే వారికి, ప్రస్తుతం వైద్య వృత్తిలో ఉన్నవారికి ఈ సమావేశాలు చక్కటి అవగాహన కల్పిస్తాయని వారు పేర్కొన్నారు.

# ఏపీలో కొత్తగా 1,186 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 56,155 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,186 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 10 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,867 కు చేరింది.

గత 24 గంటల్లో 1,396 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,86,962 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 14,473 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,15,302 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,66,85,469 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు గా బెహరా భాస్కర్

- శుభాకాంక్షలు తెలిపిన మళ్ల



ములగాడ : జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులుగా విశాఖ పార్లమెంట్ వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు ఎన్నికైన సందర్భంగా బుధవారం సీతమ్మదారలోని మళ్ళా క్యాంపు కార్యాలయంలో విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్,పార్టీ నాయకులతో కలిసి ఎ పిఇడబ్ల్యూ ఐ డి సి చైర్మన్, మాజీ శాసన సభ్యులు విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మళ్ళా మాట్లాడుతూ వైకాపా అభివృద్ధి కోసం కష్ట బడే ప్రతి ఒక్కరికి పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైకాపా నేతలు కార్యకర్తలు బెహరా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను నిర్మూలించండి

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన



విశాఖపట్నం : పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరమవుతాయని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. ఆమె 5వ జోన్ 44 వార్డు పరిధిలోని శ్రీనివాస నగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. డోర్ నం. 44-30-5/3 లో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటికి వెళ్లి వారి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చుట్టుప్రక్కల 200మీటర్ల వరకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని, మలేరియా సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులందరూ సీజనల్ వ్యాధులపై అవగాహన పంపొందించుకొనుటకు మరొకసారి ఓరియంటేషన్ కార్యక్రమము నిర్వహించమని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. మలేరియా స్టెన్సిల్ స్టిక్కర్లను ప్రతీ ఇంటికి అతికించాలని, ఒక కాంపౌండ్లో ఎన్ని ఇళ్ళు ఉంటే అన్ని ఇళ్ళకు అతికించాలని బయోలజిస్ట్ ను ఆదేశించారు. కాలువలలో మట్టితో కూడిన వ్యర్ధాలను పూర్తిగా తొలగించలేదని శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటరీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ స్థలాలోను, వ్యాపార కూడలిలోను, వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించి వ్యర్ధాలు పడకుండా దృష్టి సారించాలని ఆదేశించారు.లవార్డులో డోర్ నం.44-38-11 ఇంటి ప్రక్కన నిర్మాణ దశలో ఉన్న ఇంటిని పరిశీలించి ఆ ఇంటిని ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతుందా, ఇంటిచుట్టు ఖాళీ ప్రదేశం వదలి కడుతున్నారా అని ఆరా తీశారు. ప్లాన్ ప్రకారం ఇల్లు కట్టుకునే విధంగా చూడాలని ప్లానింగ్ కార్యదర్శిని ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఐదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, బయాలజిస్ట్ డాక్టర్ దొర, కార్యనిర్వాహక ఇంజినీరు(మెకానికల్) చిరంజీవి, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, టౌన్ ప్లానింగు సిబ్బంది, మలేరియా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం : హిందీ భాషా దినోత్సవ వేడుకలను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో బుధవారం ప్రారంభించారు. పోర్ట్ లో హిందీ భాష అభివృద్ధికి ఉద్యోగుల్లో హిందీ నైపుణ్యాలను వెలికితీసే పలు కార్యక్రమాలను 15 రోజులపాటు నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ రామమోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పోర్టు లోని అధికారులకు ఉద్యోగులకు హిందీ వ్యాసరచన, హిందీ సూక్తులు పోటీలను నిర్వహించనున్నారు. కోవిడ్ ను దృష్టిలో ఉంచుకుని పోటీలను విభాగాల వారీగా నిబంధనల మేరకు నిర్వహించనున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు హిందీ భాష దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో పోర్ట్ చైర్మన్ రామమోహనరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నారు.

పోర్ట్ హిందీ అధికారిణి సూర్య కళ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పోర్ట్ డెప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్, సీవీఓ ప్రదీప్ కుమార్, సెక్రెటరీ వేణుగోపాల్ విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# దోమలు వృద్ధి చెందకుండా ఇంటింట సర్వే నిర్వహించండి

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో దోమలు వృద్ధి చెందకుండా.. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఇంటా నిత్యం సర్వే నిర్వహిస్తూ పరిశుభ్రత పాటించేలా ప్రజలకు కార్యదర్శులు, వాలంటీర్లు అవగాహన కల్పించాలని బుధవారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో పరిశుభ్రతతో పాటు, ప్రతి శుక్రవారం డ్రై ను విధిగా పాటిస్తే దోమల వృద్ధిని పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులను అదుపు చేయవచ్చునన్నారు. ప్రతి రోజు విధిగా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి దోమలు వృద్ధిని అదుపు చేయుటకు నిత్యం సర్వే నిర్వహించాలన్నారు. ఈ సర్వేలో ప్రతి ఇంటిలో పెంచుతున్న మొక్కల కుండీల కింద పళ్లెంలో, ఫ్లవర్ వాజ్ లలో,

ఫ్రిడ్జ్ వెనుక గల ట్రే బాక్సులలో, ఉపయోగించిన ఖాళీ కొబ్బరి

బొండాలలో, పాత టైర్లలో, ఇంటి పై గల సన్ షేడ్ లలో, నీటి కుండీలలో, నీరు నిల్వలేకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు తెలియపరచాలన్నారు.

అలాగే ఇంటి యొక్క సెప్టిక్ ట్యాంక్ గొట్టానికి తప్పనిసరిగా మెష్ ను అమర్చుకోవాలని, వారానికొకసారి వాటర్ ట్యాంకులు ఖాళీ చేసి, ఆరబెట్టి, తాజాగా నీటి నింపుకోవాలని, ఇలా చేసినట్లయితే నగరంలో దోమల పెంపును అదుపు చేయవచ్చునని, వ్యాధులకు గురికాకుండా జాగ్రత్త పడవచ్చునని ప్రజలకు తెలియజేయాలన్నారు.

# అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందిస్తున్నాం

ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఓ వర్గం మీడియా కుట్ర పన్నుతోందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆయన బుధవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..పెన్షన్ల విషయంలో టీడీపీ అపోహలు సృష్టిస్తోందని దుయ్యబపట్టారు. పెన్షన్లు తగ్గిస్తున్నారని టీడీపీ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అర్హులందరికీ పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు.

చంద్రబాబు హయాంలో పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. పూర్తిగా పరిశీలించాకే అనర్హులను తొలగిస్తున్నామని పేరొన్నారు.

చంద్రబాబు ఓడిపోయినప్పటి నుంచి ఓ వర్గం మీడియాకు బాధ ఎక్కువైపోయిందన్నారు. టీడీపీ హయాంలో పెన్షన్లు 40-50 లక్షల మందికి మించలేదని తెలిపారు. ఎన్నికలు దగ్గరకొచ్చే సమయంలో హడావుడిగా సంఖ్యను పెంచారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 61 లక్షల మందికి పైగా అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన వృద్ధులకు సంబంధించి పూర్తి లెక్కలు తమ దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తే బాబుకు వృద్ధులు గుర్తుకొచ్చేవారని సజ్జల మండిపడ్డారు.

# ప్రభుత్వ ఆసుపత్రే పేదవాడి దేవాలయం

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మధురవాడ : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మధురవాడలో నాడు-నేడులో భాగంగా 69 లక్షలతో అభివృద్ధి చేసిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాన్ని మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మధురవాడ ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని.. ఇక్కడి స్థానికులకు మెరుగైన వైద్యం అందించేందుకు పీహెచ్ సీ అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ పీహెచ్ సీని అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకు మంత్రి సూచించారు. ఆసుపత్రిలో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ఓపీ వార్డులు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఆసుపత్రికి ఒక డాక్టర్, నైట్ సెక్యూరిటీ, ఇద్దరు వాచ్ మెన్లను నియమించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో సుందరీకరణ చేపట్టాలని, రోగుల బంధువులు వేచి ఉండేందుకు ఒక షెడ్డు నిర్మించాలని కూడా మంత్రి ఆదేశించారు. ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా వసతులు, ప్రజలకు వైద్యం అందాలని మంత్రి అన్నారు. పీహెచ్ సీని రాబోయే రోజుల్లో కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. గతంలో ప్రభుత్వాసుపత్రులకు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలంటే సామాన్యులు ఆలోచించేవారని. ఇప్పుడు నాడు-నేడులో భాగంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆసుపత్రులను, పాఠశాలలను అభివృద్ధి చేసి వారికి చేరువ చేసారని అన్నారు. కరోనాను ఎదుర్కొనేందుకు వ్యాక్సినేషన్ ఒకటే మార్గమని ప్రజలంతా వ్యాక్సిన్ వేయించుకోవాలని మంత్రి కోరారు. కరోనా టెస్టుల్లో, వ్యాక్సినేషన్లో దేశంలోనే ఏపీ అగ్రగామిగా ఉందని అన్నారు. మధురవాడకు డిగ్రీ కాలేజ్ తీసుకొచ్చేందుకు కృషి చెస్తానని మంత్రి అన్నారు. జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వం ఆసుపత్రులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. జిల్లాలో 77 ఆసుపత్రులు 53కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మరో 9 ఆసుపత్రులు నిర్మిస్తామని అన్నారు. ప్రస్తుతం పనుల దశల్లో ఉన్న ఆసుపత్రులను 15-20 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో సెక్యూరిటీ ఉంచాలని.. రాత్రిళ్ళు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. థర్డ్ వేవ్ వార్తల నేపథ్యంలో అందరూ వాక్సినేషన్ వేయించుకోవాలని అన్నారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ నాడు-నేడులో భాగంగా ఆసుపత్రులను అభివృద్ధి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం సీఎం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వాస్పత్రుల్లో మంచి వైద్యం లభించడం సంతోషించే విషయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, జీవీఎంసీ చీఫ్ విప్, ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, డిఎంహెచ్ఓ సూర్యనారాయణ, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తులకు శుభవార్త..

# సరికొత్తగా మరో ప్రసాదం




తిరుమల : శ్రీవారి భక్తులకు శుభవార్త.. సరికొత్తగా మరో ప్రసాదం మరోవైపు శ్రీవారి ఆలయంలోని హుండీల్లో ఉంచిన ధనం కావడం.. భక్తులు పవిత్రభావంతో 'ధన ప్రసాదాన్ని' స్వీకరిస్తారని.. తద్వారా చిల్లర సమస్యకు కూడా పరిష్కారం. క్యురేక ఆన్‌లైన్ క్విజ్‌తో బోలెడంత టైం పాస్! దానితో పాటు కాయిన్లు గెలుచుకోవచ్చు టీటీడీ మరో వినూత్న నిర్ణయంతో భక్తుల ముందుకొచ్చింది. శ్రీవారి భక్తులకు సరికొత్త ప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. శ్రీవారి ధనప్రసాదం పేరుతో చిల్లర నాణేల ప్యాకెట్లతో పాటు పసుపు, కుంకుమను కలిపి టీటీడీ భక్తులకు అందజేస్తోంది. భక్తులు హుండీలో కానుకలుగా వేసిన నాణేలను తిరిగి భక్తులకు శ్రీవారి ధనప్రసాదంగా అందజేస్తోంది. చిల్లర నాణేలను తీసుకునేందుకు బ్యాంకులు ఆసక్తి చూపకపోవడంతో.. టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. వంద రూపాయల చిల్లర నాణేలు ప్యాకెట్లను ఎంక్వైరీ కార్యాలయం వద్ద టీటీడీ అందుబాటులో ఉంచింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు భారీగా కానుకలు సమర్పించుకుంటారు. కేవలం నోట్లే కాకుండా చిల్లర నాణేలు సైతం హుండీలో వేస్తుంటారు. నూట పదహార్లు.. వెయ్యి నూట పదహార్ల రూపంలో నోట్లతోపాటు చిల్లర కూడా సమర్పించుకునేవారు ఎక్కువ. ఈ చిల్లర ఎక్కువగా ఉంటుండటంతో.. లెక్కింపు అనంతరం టీటీడీ దాన్ని బ్యాంకులో జమ చేస్తోంది. కానీ చిల్లర తీసుకోవడానికి బ్యాంకులు వెనుకాడుతున్నాయి. మరోవైపు శ్రీవారి ఆలయంలోని హుండీల్లో ఉంచిన ధనం కావడం.. భక్తులు పవిత్రభావంతో 'ధన ప్రసాదాన్ని' స్వీకరిస్తారని.. తద్వారా చిల్లర సమస్యకు పరిష్కారం లభిస్తుందని టీటీడీ ఆశిస్తోంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com